అ ను బం ధ ము

REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 15-9-40 ఆదివారము MADRAS, SUNDAY SEPTEMBER 15, 1940 { No. 161

314817

సోవియటు రష్యాలో సైనిక సన్నాహములు

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో నిర్బంధ సైనిక శాసనము

భారత స్వాతంత్ర్య రక్షణార్థము గాంధిమహాత్మునకు సర్వాధికారములు

పూనా తీర్మానము రద్దు చేయబడుట

వార్ధా వర్కింగు కమిటీ తీర్మానామోదము

ప్రపంచ నిరాయుధ సిద్ధాంత ప్రతిపాదన

కాంగ్రెసు వర్కింగు కమిటీ నిర్ణయము

అహింసయందు విశ్వాసము

బొంబాయి, సెప్టెంబరు 15:—

ప్రస్తుత రాజకీయపరిస్థితుల గురించియు, ప్రజల కర్తవ్యమును గురించియు కాంగ్రెసు కార్యసంఘమువారు, 700 మాటలు గల ఒక తీర్మానాన్ని గావించి ఇపుడే ప్రకటించారు. ఆ తీర్మానం ఈ మధ్యాహ్నం సమావేశమయ్యే అఖిల భారత జాతీయోపసంఘసభవారియెదుట చర్చకు వస్తుంది.

ఈ తీర్మానము గత ఆగస్టులో వార్ధాలో కార్యసంఘమువారు గావించిన తీర్మానమునకు ఆమోదం తెలుపుతున్నది. బ్రిటిషుప్రభుత్వంవారు తమ సర్వశక్తులను బలవంతంగా భారతదేశంపై విధించడమును ఖండించుచున్నది. ప్రభుత్వమువారంటితో నూరకానక అత్యధికసంఖ్యాకులగు భారతప్రజల అభిమతానికి విరుద్ధంగా భారతదేశాన్ని జర్మనీపై యుద్ధానికి దింపుటకు ప్రజలను అసమ్మతిని తెలుపుకొనకుండ అణగద్రొక్కుచు, భారతదేశపు ఆర్థిక ప్రజాసంపత్తినంతను జర్మనీపై యుద్ధానికి ఉపయోగించుచు దేశముల దుస్సహమగు పరిస్థితుల కల్పించుచున్నారని ప్రభుత్వ చర్యను ఖండించిరి. ఇట్టి చర్యలవలన ప్రభుత్వంవారు భారతప్రజల ఆత్మగౌరవ రక్షణార్థము ప్రాథమికహక్కుల రక్షణార్థము కాంగ్రెసు పోరాటం ప్రారంభించుట తప్పనిసరి అయ్యేటటుల చేస్తున్నారు.

అందుచే ఈ విషమపరిస్థితులలో భారతస్వాతంత్ర్య రక్షణార్థం, కాంగ్రెసు దీసుకొనవలసిన చరను నిర్ణయించి నడపించుటకు మార్గదర్శకత్వము వహింపవలె నని మహాత్ముని తీర్మానము గోరుచున్నది.

పూనా తీర్మానానికి కాలదోషంపట్టి రద్దయిపోయినదని తీర్మానంలో తెలియజేశారు.

తీర్మానం

బొంబయి, సెప్టెంబరు 15:—

ఈ నేడు మధ్యాహ్నం జాతీయోపసంఘము సెరుట నుంచుటకుగాను కాంగ్రెసు కార్యసంఘమువారీక్రింది తీర్మానము గావించి ప్రకటించిరి:—

గత జులై 27 తేదీని జాతీయోపసంఘము పూనాయందు సమావేశమైనప్పటినుండి ఇంతవరకు జరిగిన వ్యవహారములను అన్నిటిని ఆగస్టుమాసమున కార్యసంఘమువారు వార్ధాలో సమావేశమై గావించిన రెండు తీర్మానములను ఈసభవారు పరిశీలించి కడు శ్రద్ధగ పర్యాలోచనమొనర్చి, ఆ తీర్మానములు రెంటిని ఆమోదించుచున్నారు.

భారతదేశములో నేర్పడియున్న రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించి, బ్రిటిషు ప్రజలతో గలసి, జాతీయశ్రేయస్సును కాపాడుటకుగాను కాంగ్రెసు కార్యసంఘమువారు గాంధిమహాత్ముని యెడబాటు చేసుకొనుటకు గూడ సిద్ధపడి జూలై 7 తేదీన ఢిల్లీలోజరిగిన సమావేశములో బ్రిటిషు ప్రభుత్వమువారికి ఒకసూచనను గావించిరి జాతీయోపసంఘమువారు దరిమిలాను పూనాసమావేశములో ఆ తీర్మానమును ఆమోదించిరి. బ్రిటిషు ప్రభుత్వము వారాసూచనను నిరాకరించిరి వారాసూచనను త్రోసిపారవేసిన విధమును జూచినచో భారతదేశపు స్వాతంత్ర్యమును అంగీకరించు ఉద్దేశము బ్రిటిషు ప్రభుత్వమునకే మాత్రమును లేదనియు, వారికి శక్తివుండి సాధ్యమైతే, ఈదేశమును తమ స్వలాభం కొరకు శాశ్వతంగా తమను బానిసలలో బంధించియుంచుకొనుటయే వారి యుద్దేశమనియు స్పష్టముగా తెలియుచున్నది. ఆవిషయమై ఏవిధమైన సందేహానికిగూడ అవకాశము లేకుండ చేసుటకై. ఈవిషయమై బ్రిటిషు ప్రభుత్వమువారి నిశ్చయమును చూడగా, వారు తమ నిర్ణయములను భారతదేశములో బలవంతముగా అమలు జరుపుకొనడానికి సిద్ధపడియున్నటుల స్పష్టమగుచున్నది. ఇటీవల ప్రభుత్వమువారు సాగించుచున్న విధానమును జూచిన యెడల-అత్యధిక సంఖ్యాకమగు ప్రజాభిప్రాయమునకు విరుద్ధంగా, భారతదేశమును జర్మనీపై యుద్ధమునకు దింపుటలోను, ఆయుద్ధంకొరకు భారతమానవబలమును, ఆర్థికసంపదపూర్తిగాను వినియోగించుకొను చుండుటలోను ప్రభుత్వమువారు ప్రజల గతమ అసమ్మతి తెలుపుకొను స్వాతంత్ర్యాన్ని గూడ ప్రభుత్వంవారు సహింపవలచుకొనలేదనియు, స్పష్టపడుచున్నది.

భారతదేశమునకు జన్మహక్కగు జాతీయ స్వాతంత్ర్యాన్ని నిరాకరించుటయేగాక, తమ అభిప్రాయములను స్వేచ్ఛగ వెల్లడించుటకు ప్రజలకు గల హక్కులను అణగద్రొక్కుటయేగాక, భారతజాతిని ఎటివలనకు కారణమగునట్టియు, భారతజాతియు దాస్యబంధముల బలపరచునట్టియు ఈప్రభుత్వవిధానమునకు భారతజాతీయోపసంఘము మేమాత్రమును తలయొగ్గరాదనుచున్నది.

ఇట్టి విధానమును అవలంబించుటవలన బ్రిటిషు ప్రభుత్వమువారు, భారతజాతికి దుస్సహమగు పరిస్థితులను గల్గించిరి. భారతప్రజల ప్రాథమిక హక్కులను జాతీయాత్మగౌరవమును కాపాడుటకు మేము, కాంగ్రెసువారు సంరంభమును ప్రారంభించుట తప్పనిసరియగు పరిస్థితులను దెచ్చి పెట్టిరి.

గాంధిమహాత్ముని నాయకత్వమున, అహింసాసిద్ధాంతముచే అనుసరించుటకు కాంగ్రెసు దీక్ష వహించి యున్నది అందుచే భారతజాతీయస్వాతంత్ర్యోద్యమ చారిత్రమున అపూర్వమగు నీ విషమ పరిస్థితులందు - ఇక మీద అవలంబింపబడవలసిన కార్యక్రమమును వివరించుటకు కాంగ్రెసునకు మార్గదర్శకత్వమును వహింపవలెనని గాంధిమహాత్ము నీ సభవారు గోరుచున్నారు. అందుకు ఇంతరకును ప్రణాళికగా నున్న పూనాలో జాతీయోపసంఘమువారిచే గ్రహింపబడిన ఢిల్లీ తీర్మానమును ఇకమీద అమలులో నుండదు. కాలదోషముపట్టి అది రద్దయిపోయినది.

జాతీయోపసంఘమువారు బ్రిటిషు ప్రజలయెడలను, యుద్ధమందు దగుల్కొని యున్న ఇతర దేశములు ప్రజలందరియెడలనుగూడ తమ మానవభావిని ప్రకటించుచున్నారు. తమకు సంభవించియున్న ప్రస్తుత విపత్తునందు బ్రిటిషు ప్రజలు గన్పరుచుచున్న కష్టసహనమును ఓర్పును కాంగ్రెసువారు లెస్సయు ప్రశంసించుచున్నారు. అట్టి బ్రిటిషు ప్రజలయెడల కాంగ్రెసువారు కొట్టి ద్వేషముగాని యుండజాలరు చిక్కులయందున్నవారికి కష్టం కల్పించుట కాంగ్రెసువారి సత్యాగ్రహతత్త్వమునకు విరుద్ధము. కాంగ్రెసు తనంతవానగ నిర్ణయించుకొని పాటించుచున్న ఈ సహనము, ఓర్పు అసలు కాంగ్రెసుయొక్క పునాదికే హానికరమగుచున్నపుడును కొనసాగింపబడునని భావింపరాదు. అందుచే కాంగ్రెసువారి పురుషు జౌర్జన్యగా హిత్యసిద్ధాంతముపై వాపారపడియున్న తమ కార్యక్రమమును కొనసాగించుకొనుటకు తమకు గల హక్కులను పూర్తిగ అమలు జరుపుకొనదలచిరి

అయినను, కాంగ్రెసువారిపుడు దౌర్జన్యరహితమగు నిరోధోద్యమమును ఇపుడు సాధించవలసి వచ్చినయెడల, దానిని ప్రజలయొక్క స్వాతంత్ర్యముల రక్షించుట కొరకు వారికి అవసరమో అంతవరకే వ్యాపింపజేసెదరుగాని అంతకంటె విశాలమొనర్చుటకు ఉద్దేశము కాంగ్రెసువారి కేమాత్రమును లేదు.

అహింసయందు విశ్వాసము

కాంగ్రెసుయొక్క అహింసా విధానమును గురించి కొన్ని అపోహలు వ్యాపించుటచే, ఆవిషయమై సందేహముల తొలగించుటకుగానీ సభవారు ఇదివరకు వలెనే ఇపుడుగూడ కాంగ్రెసువారు అహింసా సిద్ధాంతముచే అనుసంపదలచియున్నారని యు ఆ విషయమై ఎట్టి అపోహలకును అవకాశము లేదనియు ప్రకటించుచున్నారు. స్వరాజ్యపోరాటమునందేగాక భారతదేశము స్వతంత్రమైనప్పుడుగూడ సాధ్యమగునంతవరకు అహింసా విధానమునే అనుసరించుట కాంగ్రెసుయొక్క నిశ్చయము. ప్రపంచము వాళ్లమై తిరిగి అటువికదశలో పడిపోకుండ మానవజాతిని కాపాడవలెననియెడల ప్రపంచరాజ్యములన్నియు పూర్తిగ ఆయుధవిసర్జన మొర్పరచవలెనియు ఇంతికంటె వ్యాపకమగు ఆర్థిక రాజకీయసిద్ధాంతములనవలంబించి పూర్తి క్రాంతిజరగవలెనియు ఈసభవారి అభిప్రాయము. ఇటీవల ప్రపంచమున సంభవించుచున్న సంఘటనలు ఈ విషయమును మరింత ఋజువు చేయుచున్నవి. అందుచే, స్వతంత్రమగు భారతజాతి ప్రపంచ ఆయుధ విసర్జనోద్యమముకొరకు తనశక్తినంతనుపయోగించి కృషిసల్పును ఈ విషయమున భారతదేశమే మార్గదర్శకత్వము వహింపవలసి వచ్చినయెడల, నది అప్పటి దేశపరిస్థితులపైనను, ప్రపంచపరిస్థితులపైనను ఆధారపడియుండును కాని ఆయుధవిసర్జన విధానమునకు భారత ప్రభుత్వము పూర్తిగ కృషిసల్పును.

నిజమగు ఆయుధవిసర్జనము, అంతర్జాతీయ సంగ్రామములతోలగించి ప్రపంచశాంతిస్థాపనము-ఆయుధములకును, అంతర్జాతీయసంఘర్షణకును గల మూలకారణములు తొలగించుటపైనాధారపడియుండును. ఒకజాతి మరియొకజాతిపై ఆధిపత్యము వహించిపరిపాలించుపద్ధతులను ఒక దేశము మరియొక దేశమును స్వార్థముకొరకు ఉపయోగించుకొను పద్ధతులను పూర్తిగ తొలగించివేసినగాని ఈసంగ్రామము లంతరింపవు ఆయుధవిసర్జనము సాధించుటకు కాంగ్రెసు శాంతియుతముగ కృషిసల్పును. ఈయాదర్శమును సాధించుటకుగాను భారతీయులు తమ జాతికు స్వాతంత్ర్యమును సాధించుచున్నారు ప్రపంచశాంతి అభివృద్ధుల సాధించుటకవసరమగునీ స్వతంత్ర అంతర్జాతీయ సమైక్యతకు భారతజాతీయస్వాతంత్ర్యస్థాపన పునాదిగ నేర్పడును

* * *

వార్ధా తీర్మానము

రాజప్రతినిధి ప్రకటనకు ప్రత్యుత్తరముగ కాంగ్రెసుకార్యసంఘమువారు వార్ధాలో ఆగస్టు 22 వ తేదీ గావించిన తీర్మానము ప్రతి ఈదినము ప్రకటింపబడినది:—

"భారత స్వరాజ్యమును గురించి బ్రిటను దొరతనము వారి అనుమతితో యీ నెల 8-వ తేదీన రాజప్రతినిధి చేసిన ప్రకటనను, దానిలోని విషయములు వివరిస్తూ పార్లమెంటు ప్రజలసభలో ఇండియా మంత్రి, అటుపిమ్మట చేసినవుపన్యాసమును యీ సభవారు శ్రద్ధగా చదివారు. దేశంలో కార్యనిరోధమును తొలగించుటకును అపహరించుకొనుటకు నిలిపివేయుటకును దేశరక్షణవిషయంలోను, దేశపరిపాలన విషయంలోను దేశంలో అన్నితెగలవారును కలిసి మిక్కిలి శ్రేష్ఠంగా పనిచేయగలుగుటకును, వెంటనే అమలుజరపడానికి సాధ్యమైన పద్ధతులను పూనాలో జూలై 28వ తేదీని జరిగిన సభలో

కాంగ్రెసు ఎట్టి అహింసను అనుసరింపవలెను?

మహాత్ముని అహింసావ్యాప్తి నిర్వచనము

చిత్తశుద్ధిలేని జీవకారుణ్యము వృథా

భారతకాంగ్రెసుసంఘంవారు స్నేహభావంతో సూచించారుగాని దొరతనంవారు వాటిని తిరస్కరించడం మిక్కిలి విచారకరం.

బ్రిటను దొరతనంవారి పక్షమున కొందరు చేసిన ప్రకటనలవల్లను, ఉపన్యాసాలవల్లను భారతదేశానికి సహజంగావున్న సంపూర్ణజాతీయ స్వాతంత్ర్యహక్కును వారంగీకరించకుండా వుండడానికి ప్రయత్నిస్తున్నట్లు తేలుతున్నందున యీ సభవారు అధికమైన మనస్తాపమును ఆగ్రహమును వెల్లడిస్తున్నారు.

వార్ధానాలయందు అపనమ్మకం

భారతదేశపరిపాలనకు సంబంధించిన ప్రధానతమములైన విధులను నెరవేర్చడానికి ఇండియాలో బ్రిటను దొరతనంవారికి సర్వాధికారం వుండవలెనుకూడా వీటివలన స్పష్టమయింది. వీరలాగు తెలుపడం కేవలం నిరాధారమైనది. వీరిటువంటి హక్కులను వెల్లడించడంవల్ల బ్రిటిషు కామనువెల్తులో సాధ్యమైనంత త్వరలోనే ఇండియాకూడా స్వాతంత్ర్యమునున్నూ సమాన గౌరవమునున్నూ కలవక దేశంగా అంగీకరించబడునని దొరతనంవారు చేసిన వాగ్దానమును కూడా భారతీయులు నమ్మడానికి వీలులేకుండా ఉంది.

బ్రిటిషు సామ్రాజ్యంలో ఇండియాకు స్థానం లేదు

సామ్రాజ్య తత్వంతో నిండిన బ్రిటిషు సామ్రాజ్యంలో ఒకభాగంగా ఇండియా ఒక స్వతంత్ర దేశంగా ఉండవలెను. ప్రపంచంలో అన్ని దేశాలలోను శాంతిని అభివృద్ధిని కలిగించడానికి పూనుకున్న యితర స్వతంత్ర దేశాలతో కలిసి యిండియా పనిచేయడానికి యేవిధమైన అభ్యంతరమూ లేదు.

రాజ్యాంగవిధానమును సిద్ధపరచుట

భారతదేశీయులచే యెన్నుకొనబడిన ప్రతినిధులు సిద్ధపరిచిన రాజ్యాంగ విధానమునకు బ్రిటిషు ఇండియా యే పక్షము వారైనా, ఏ సంస్థానాధిపతియైనా, ఇండియాలో స్థిరాస్తులుగల యే విదేశీయులైనా అసమ్మతిని తెలుపుతూ వున్నంత కాలము బ్రిటను దొరతనమువారు తమ అధికారమును తమ బాధ్యతలను ప్రజలచే యెన్నుకోబడిన ప్రతినిధులకు వశపరచరు. ఇపుడున్న బాధ్యతావిరహిత నిరంకుశ ప్రభుత్వమే జరుగుతూ వుంటుంది అని కూడా యీ ప్రకటనలలో స్పష్టంగావుంది. దీనివల్ల దేశంలో అల్లరులు జరిగేలాగు దొరతనంవారు ప్రత్యక్షంగా ప్రోత్సాహపరిచిన వారవుతున్నారు. దొరతనం వారిలాగు ప్రోత్సాహపరచడంవల్ల దేశంలో వివిధ రాజకీయపక్షాలవారు సమాధానపడడానికి యెంతమాత్రం అంగీకరించరు.

అల్పసంఖ్యాకులను నిర్బంధించి లొంగదీయుట

ప్రజలచే యెన్నుకోబడిన ప్రతినిధులలో కూడిన ప్రజాప్రతినిధిసంఘంవారు సిద్ధపరచిన రాజ్యాంగవిధానమునకు దేశంలో అన్నిపార్టీల వారును అంగీకరించవలెననికోరుట అల్పసంఖ్యాకసంఘాలను నిర్బంధించి లొంగదీయడమే అనిదీనికి అపవ్యాఖ్యానం చేశారు. ఈలాగు అల్పసంఖ్యాక సంఘాలవారిని నిర్బంధించి లొంగదీయవలెనని కాంగ్రెసువారు దొరతనంవారి నెన్నడూ కోరియుండలేదు. అటువంటి వుద్దేశము కాంగ్రెసు వారికెంత మాత్రంలేదు. దొరతనం వారాలాగు ప్రకటించడంవల్ల ఇండియాలో అల్పసంఖ్యాక సంఘాల సమస్య యెన్నటికీకూడా పరిష్కారము కానేకాకుండా వుండడానికి బాగు మరింత అధికమయింది. అల్పసంఖ్యాక సంఘాలచే యెన్నుకొనబడిన ప్రతినిధులతో సమాధానము కలుగజేసుకొని అల్పసంఖ్యాక సంఘాలకు కావలసిన రక్షణలన్నిటిని చట్టంలో యేర్పరచవలెనని కాంగ్రెసువారు కోరారు.

బొంబాయి, సెప్టెంబరు 15వ తేదీ హరిజన్ పత్రికలో గాంధిమహాత్ము కాంగ్రెసు అహింసాచరణనుగూర్చి యిట్లు:—యున్నారు:—

"వార్ధాలో నన్ను మాచిన పూనా కాంగ్రెసువాదులయెదుట నేను తెలిపిన అహింసానిర్వచనమువలన, అహింసావ్యాప్తిని సంకుచితపరచితిని అనేపించుచూ పలువురు లేఖలతో నన్ను ముంచెత్తుచున్నారు.

నా అభిప్రాయము కాంగ్రెసు అహింసకు చెందినదిమాత్రమేగాని ఈ మంత్రము మరచుచున్నారు. వారు, కీటకములనుగాని, తేళ్ళనుగాని పాములనుగాని చంపుట యిష్టములేదు. ఎట్టి పరిస్థితులందుగాని మాంసమును ముట్టరు. అట్టి అహింసనే కాంగ్రెసు ఆచరించవలెనుభారము నేను కాంగ్రెసుపై ఉంచను. కాంగ్రెసు ఒకమతసంస్థగాదు. అది యొక రాజకీయసంస్థ. దాని అహింస మానవకోటికిమాత్రమే సంకుచితమైయున్నది. అది నింకను వ్యాప్తిచెందినచో, హిందువులనూ, అందును ముఖ్యముగ జైనులనూ, వైష్ణవులనూ మాత్రమే అందు పాల్గొనుట కర్హులనందురు. వేలకువేలు, మత్స్య, మాంసభక్షణముచేయు హిందువులు ఇందుండి వెలివేయబడవలసియుందురు. ఎవ్వరునుగూడా అధ్యంతపెట్టగాని సరుకైన, తిన్నని చక్కని ప్రతివాదం వాదని తలంతును.

ఇంకను మహాత్ముడిట్లు వ్రాయుచున్నాడు:-

నన్ను విమర్శించినవారు చాలమందినుసల్మానులు. కాంగ్రెసు అవలంబించుచున్న హద్దులోపలి అహింసను గూడా అంగీకరించుటలేదనియు, ఆ కాంగ్రెసు సైనను, వార్ధా, పూనా తీర్మానములచే, తద్వ్యాప్తిని భగ్నమొనర్చి చాలవరకు అర్థరహితమొనర్చివదనియు గమనింపదగును.

అందువలన, వివిధ తరహాల వ్యక్తులకు, ఈ సిద్ధాంతమును వ్యాపింపజేయయత్నించినచో మనము ఖ్యోద్దేశమునకే భంగమగులగును, జీవకోటికంతకును, సంపూర్ణమగు అహింసావిధానము అనవర్తింపజేయుటకు కొంతకాలమట్టును. కాని, ప్రస్తుతము, అడవులలో మృగములు జీవించువిధమున గాక, పరస్పరప్రేమానురాగములతో, సంఘజీవితము గడపుటకు మనము శిక్షకొనిన, అహింసా విధానమును యెంతయో సాధించినవారమగుదుము. శత్రువులని తలచువారియెడల ద్వేషభావములేక, స్నేహితులవలె క్రేమించుటకు నేర్చుకొనిన, మనము మనలను అభినందించుకొనవచ్చును.

పట్టి జీవకారుణ్యము చాలదు

మనలోనున్న కామక్రోధ లోభమోహ, మదమాత్సర్యాదుల జయించుటకుగాను పట్టి జీవకారుణ్యము సరిపోదు. స్వార్థమును జయించి, తన సర్వచేష్టలయందు ప్రేమ సౌహార్దభావముల వెల్లి విరియించువ్యక్తిని యొకనిని పట్టి చూపించనచో, అతడు మాంసమును ముట్టువాడైనను అతనికి వాగ్రణాయముల నాచరించెదను. కామక్రోధ, లోభమోహాదులచే పరిపీడింపబడిన వ్యక్తి అనుదినమును, చీమలు మొదలగ కీటాదుల పోషించి వాటిని చంపకపోయినను, అతడు తగడు. అతడట్లుచేయుట చిత్తశుద్ధి లేని జీవకారుణ్యము చూపుటయే. తనలోనున్న మోసమును దాచుటకు అతడుగావించు అధ్వాన్నపు బహిరాడంబర కృత్యమన్నను ఆక్షేపణ లేదు.

మిత్రభేద తంత్రం

అటువంటిస్థితిలో దొరతనంవారిటువంటి ప్రకటన చెయ్యడంవల్ల ప్రజలకివరకేవున్న అసమానం యిప్పుడు మరింత దృఢమవుతోంది. ఇండియాను శాశ్వతంగా తమ ఆధీనంలో వుంచుకోవడానికి దొరతనంవారు మొదటనుంచి మిత్రభేదతంత్రము మీదనే ఆధారపడుతూవున్నారు. ప్రజలలో అయికమత్యం కలుగకుండా చేయడానికి సర్వదా ప్రయత్నం చేస్తూనేవున్నారు. వారాపద్ధతినే

(2 వ పేజి చూడుము)



నేడు బొంబాయిలో అఖిలభారత కాంగ్రెసుసంఘసభ ఈ భవనములో సమావేశమైనది.



పండిత నెహ్రూగారు బొంబాయిస్టేషనులో ప్రజల స్వాగతము

దక్షిణ ఆఫ్రికాలో ఇటలీ యుద్ధవిధానము

ఈజిప్టు సరిహద్దులవద్ద సంఘర్షణము ప్రారంభము కాలేదు

లండను, సెప్టెంబరు 14:— లిబియా ఈజిప్టు సరిహద్దులవద్ద ఇటలీసేనలు ఇంకను దాడి ప్రారంభించలేదని రూఢివర్తమానము వచ్చింది. కాని ఇందులకై శత్రువులు అన్నిసన్నాహములను గావించుకొనుచున్నారు. ఈరంగమున ఇటలీ సైనికులసంఖ్య బ్రిటిషు సైనికులసంఖ్యకన్న అధికమగనున్నది. అయినను ఇటలీవారింతవరకు బ్రిటిషు సేనలదాడిని ప్రతిఘటించుచున్నారేగాని, తాముగ దాడులుపలుపుటలేదు. తూర్పుఆఫ్రికాపూర్వభాగమునకు, దక్షిణమున చాలాదూరమువరకు బ్రిటిషుసేనలు సరిహద్దులు దాటి శత్రురాజ్యభాగములలోని సేనలనెదిరించి తరుముచున్నవి ఇటలీ సైనికాధికారులు పెట్రోలు, ఆహారపదార్థములు, మందుగుండు సామగ్రి జకపరచుకొని లగుకేంద్రముల నేర్పరచుకొని తిన్నగ ముందుకు నడుచుచున్నారు. నేడు గాకున్న రేపు బ్రిటిష్ సేనల నెదరింపవలయునని యే ఇటలీ యుద్దేశమైనట్లు ఈ సన్నాహముల వల్ల స్పష్టమగుచున్నది.

కెయిరో, సెప్టెంబరు 14:— నిన్నటిదినము ఇటలీసేనలు సోలంప్రాంత్యమున ముందుకునడిచి కొంతిభాగమును ఆక్రమించుకొనినవనియు, బ్రిటిష్ సైనికాధికారులు శత్రుసేనలజాడలను గమనించుచు అడ్డుకొనులచు, వారి పురోగమనమును అధ్యంతర పెట్టుచున్నారని అధికారప్రకటన గావింపబడినది.

లండను మేయరునిధికి విరాళములు

వెలింగటను, సెప్టెంబరు 14:— శత్రువిమానదాడులవల్ల నష్టము పొందినవారికి సహాయమొసగుటకై లండను మేయరుగారు స్థాపించిన నిధికి న్యూజిలాండుప్రభుత్వమువారు లక్ష పౌనులు విరాళమొసగ తీర్మానించుకొనిరి.

మెల్బోర్నరు, సెప్టెంబరు 14:— లండను మేయరునిధికి మెల్బోర్నను మేయరుగారు 50 వేల పౌనులు విరాళమంపిరి.

న్యూయార్కు, సెప్టెంబరు 14:— మిత్రమండలి రాజ్యముల ప్రజలకు సహాయమొసగుటకై అమెరికాలో స్థాపింపబడిన నిధి అధ్యక్షుడు ఇంగ్లండులో విమానదాడులవల్ల నష్టపడినవారికై ప్రత్యేముగ పారితోషికములను ప్రోసుచేయుచున్నారు. అధ్యక్షుడే 25 వేల డాలర్లు విరాళముగొసగిరి.

ట్రాన్సిల్వేనియా ఆక్రమణము పూర్తియగుట

బుడాపెస్టు, సెప్టెంబరు 14:— నియమానుసారమగు పరిష్కారము ననుసరించి ట్రాన్సిల్వేనియా ఆక్రమణ పూర్తియైనదనియు హంగేరి సైనికాధికారులు ఒక ప్రకటన గావించుచున్నారు.

రోడ్లు అపకర్యకు అధికముగ నున్నను సైనికులు, కష్టనిష్ఠురముల కోర్చి నిర్ణీత కార్యక్రమము ననుసరించి ఈ పని ముగించిరనియు, ఒకటి రెండు చోట్ల మాత్రమే రుమేనియనులకు హంగేరి సైనికులకు సంఘర్షణము జరిగినదనియు మొత్తముమీద శాంతముగనే ఈ కార్యము ముగిసినదనియు, ఇక మీద ఈ విషయమై ఎట్టి ప్రకటనలు గావింపబడవనియు హంగేరి అధికారులు ఒక ప్రకటన గావించిరి.

బకింగ్‌హాంప్యాలెసుపై బాంబులు

స్టేట్సుమెన్ పత్రిక వ్యాఖ్య

కలకత్తా, సెప్టెంబరు 14:— బకింగ్‌హాం ప్యాలెసుపై జర్మనులు బాంబులు వేసినవిషయమై స్టేట్సుమెన్ పత్రిక యిట్లు వ్రాయుచున్నది:— నాజీబాంబరు మన రాజును, రాణిని చంపకపోవుట జర్మనీకి క్షేమము. మన బాంబర్లలోనొకటి హిట్లరును చంపుట జర్మనీకి క్షేమము. హిట్లరు యెచ్చటనున్నది కనిపెట్టుట కష్టమైనను ఆతనిని చంపుటకు మన బాంబర్లు ప్రయత్నించుచునే యుండును. బర్లిన్ గార్డెను సందలి ఆతని నివాసము చాల బాగుగా రక్షింపబడుచున్నదని విని ఐనను దానిని మన వారు నాశముచేయ వీలగును. ఎన్ని యిబ్బందులు వచ్చినను మన రాజదంపతులు తమపనులను యథావిధిగా నెరవేర్చుచుందురు. యుద్ధము ప్రారంభమైనప్పటినుండియు తమ స్వార్థరహిత కార్యములవలనను, తమదయవలనను మనరాజదంపతులు ప్రజలకు అనురాగ పాత్రులైరి.

అమృతబజారు పత్రిక

కలకత్తా, సెప్టెంబరు 14:— శ్రీ రాజగోపాలులు దైవకళమున రక్షింపబడినందుకు ప్రపంచమంతట ప్రజలు ఆనందించుచుందురు. బాంబుపడినపుడు సార్వభౌమదంపతులు విమానరక్షణశాలలోనుండిరి ప్రజల సుఖములలో పాల్గొన్న రాజదంపతులు వారికష్టములలో, దుఃఖములలో పాల్గొనుచుండుట జూడ మనకు సంతోషము కలుగును. అని బకింగ్‌హాం ప్యాలెస్‌పై బాంబువేసినసందర్భమును పురస్కరించుకొని అమృతబజారు పత్రిక వ్రాయుచున్నది (అ. ప్రె.)

రాజుగారికి అభినందనములు

విండ్సర్ డ్యూకు తంతి

లండన్, సెప్టెంబరు 14:— నిన్న బకింగ్‌హాం ప్యాలెసు బాంబువేయబడినప్పుడు భగవదనుగ్రహముచే రక్షింపబడినందులకు అభినందనము లొసంగుచు రాజుగారి సోదరుడువిండ్సర్ డ్యూకు తంతివార్తపంపినారు.

రాజప్రతినిధి తంతి

సిమ్లా, సెప్టెంబరు 14:— బకింగుహాం ప్యాలెస్‌పై శత్రువులు దాడి చేసినప్పుడు రాజదంపతులు రక్షింపబడినందుకు సంతోషము తెలియజేయుచు రాజప్రతినిధి సార్వభౌమునికి తంతివార్త నంపియున్నాడు. (అ. ప్రె)

సం॥ రా॥ యుద్ధకమిటీ తంతి

లక్నో, సెప్టెంబరు 14:— రాష్ట్రీయ యుద్ధకమిటీవారి నిర్ణయానుసారము శ్రీ రాజదంపతులు విమానదాడివలన గాయపడకుండ రక్షింపబడినందుకు సంతోషము వెలిబుచ్చుచు సం॥ రా॥ గవర్నరు సార్వభౌమునికి తంతివార్త పంపియున్నాడు. యుద్ధకమిటీలో తీర్మానము సర్ తేజబహద్దూర్ సప్రూగారిచే ప్రతిపాదింపబడెను. వారిని సర్ రజాలీ, సర్ జె. పి. శ్రీవాస్తవ, ఘటూరీవవాలు, చేరము అయిజారమాలంగార్లు సమర్థించిరి. (అ. ప్రె)

వెస్టుమినిస్టరు ఆబేకు స్వల్ప నష్టము

లండన్, సెప్టెంబరు 15:— లండనులో అతి ప్రాచీన ప్రఖ్యాత దేవాయతనమగు వెస్టు మినిస్టరు ఆబీలో పశ్చిమ భాగమున ఒక 18వ శతాబ్దపు గ్లాసు ఇటీవల శత్రు విమానదాడుల వలన నష్టపడెను. కొలది గాజు చతురశకలు మాత్రమే పగిలిపోయెను. వీనిని తిరిగి కూర్చవచ్చును. (రూటర్)

(1 వ పేజి తరువాయి)

యిపుడు కూడా అనుసరిస్తున్నారు." అనేనమ్మకం ప్రజలకు చాలా అధికమయింది.

అల్ప సంఖ్యాక సంఘాలకు నష్టం కలుగుననుట

"1919 ఇండియా ప్రభుత్వచట్టం ప్రకారం భారత శాసనసభలకు ఎన్నుకోబడిన సభ్యుల విశ్వాసమును బడయదగిన వారిని సెంట్రలు గవర్నమెంటు కార్యనిర్వాహక సంఘ సభ్యులనుగా నియమించవలెనని కాంగ్రెసువారు కోరారు. ఈలాటి సెంట్రలు గవర్నమెంటును యేర్పరచడంవల్ల అల్ప సంఖ్యాక సంఘాలకు నష్టం కలుగుతుంది. అధికసంఖ్యాక సంఘానికి అనుకూలం కలుగుతుంది రాజ్యాంగ విధాన నిర్మాణసమస్య యింకా పరిష్కారం కాలేదు. అది మళ్లీ తలయెత్తుతుంది" అని ఇండియా మంత్రి చెప్పాడు.

యుద్ధంలో భారతీయులందరు దొరతనం వారికి పనపూర్వకంగా సహాయంచేసే నిమిత్తం తాత్కాలికంగా కొంత అధికారమును ప్రజాప్రతినిధులకు వశపరచడంకూడా దొరతనంవారి కిష్టంలేదు. భారతప్రజలు ప్రజాప్రభుత్వ సిద్ధాంతముల ప్రకారం దేశమును పరిపాలించడానికి వారికి హక్కువుందని దొరతనంవారంగీకరించారనే అభిప్రాయం ప్రజలలో కలగడానికి సాధకమైన యే పనినికూడా దొరతనంవారు చెయ్యరు. దేశంలో అత్యధిక సంఖ్యాకులైన ప్రజల అభిప్రాయాలకు భిన్నములైన అభిప్రాయాలుకల వేగు వేరు పక్షాలవారిని న్యాయస్థులను కూడ గట్టుకుని దొరతనంవారు తమ నిరంకుశ ప్రభుత్వమును కొనసాగిస్తూ వుంటారు. సెంటరులోను, రాష్ట్రాలలోను ప్రజలచేతియెన్నుకోబడిన శాసనసభలవారి సహకారమునుకూడా దొరతనంవారు తిరస్కరిస్తున్నారు అని యీప్రకటనవల్ల స్పష్టమవుతూవుంది

బ్రిటిషువారు దేశికోసం యుద్ధం చేస్తున్నామని చెబుతున్నారో అటువంటి ప్రజాప్రభుత్వ సిద్ధాంతమునకున్నూ భారతదేశాభివృద్ధికిన్నీ కూడా యీప్రకటనలు విరుద్ధంగా వున్నందున భారతకాంగ్రెసు కార్యసంఘంవారు యీసూచనలను ఆమోదించజాలరు. వీటిని ఆమోదించవలసిందని ప్రజలను కోరడానికికూడా వీలులేదు కాంగ్రెసువారి కోరికలకు యీ ప్రకటనలకు హస్తిమశకాంతరంవుంది ఇండియాలో స్వాతంత్ర్యమున్ను ఆయికమత్యమున్ను యేర్పడడానికి యివి నిరోధకములుగా కూడా వున్నాయి.

దేశమందంతటా బహిరంగసభలు

కాబట్టి దేశమందంతటా ప్రజల బహిరంగ సభలను జరిపి రాజప్రతినిధియు ఇండియామంత్రియు చేసిన ప్రకటనలను మిక్కిలి అసంతృప్తికరంగా వున్నాయని తీర్మానాలు చెయ్యవలెను. అన్నిరాష్ట్రాలలోను శాసనసంఘములు సభ్యులు కూడా సభలను జరిపి యీలాటి తీర్మానాలను చెయ్యవలెను" అనేతీర్మానం ఆమోదించజాలెను.

ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం

యుద్ధనిధి నిర్బంధ నిరసనం

అక్రమచర్యకు శిక్షలు

మదరాసు, సెప్టెంబరు 14:— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం గురువారం నాడు గుంటకలలో సమావేశమయినపుడు యుద్ధనిధి బలవంతముగా వసూలుచేయుట అన్యాయమనియు, సామాన్యజనుల అజ్ఞానమే యిందుకు కారణమనియు, బలవంతంపై ఎవ్వరు యుద్ధనిధి నివ్వరాదనియు తీర్మానించిరి.

జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులును, రాష్ట్రవర్కింగుకమిటీసభ్యులను యుద్ధనిధి నిర్బంధించేయబడిన అంశములు రాష్ట్రకాంగ్రెసుసంఘమునకు తెలియజేయవలసినదిగ కోరబడిరి.

మదరాసుమేయరును, మరికొందరును కాంగ్రెసుసభ్యులను పూండీ రిజర్వాయరు శంకుస్థాపనోత్సవమునకుపోయి గవర్నరు విందులో పాల్గొన్నందుకు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘ అధ్యక్షులును, కార్యదర్శియు గైకొన్న చర్యను సమర్థించుచు, యిప్పటికే యిందువలన రాష్ట్రమునందు చాల అపఖ్యాతి కలిగినందున అ. భా. కాం. సంఘంవారు వెంటనే చర్య గయికొనవలసినదిగా కోరబడిరి.

తాడిపత్రిమునిసిపలు కాంగ్రెసుసభ్యులు 7 గురు, సంద్యాలమునిసిపలుసభ్యులు 8 గురు, తిరుపతి మునిసిపలుసభ్యులు 4 గురు, అక్రమచర్యలొనరించినందున కాంగ్రెసుసంఘమునుండి తరిమివేయబడిరి.

శిక్షణ చర్యలు

అనంతపురం, సెప్టెంబరు 14:— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘమువారు మూల నిన్న ఉదయము సమావేశమైరి. శ్రీ ప్రకాశంపంతులుగారు అధ్యక్షత వహించిరి. లోగడటి రోజు సత్యాగ్రహము ప్రారంభింపవలెనని అ॥ భారత కాంగ్రెసుసంఘమువారు సూచించియుండిరి. ఈదినం జరిగిన తీర్మానములలో ముఖ్యముగా మద్రాసు కార్పొరేషను అధ్యక్షుడును, కొందరు కాంగ్రెసు వారి సభ్యులును పూండీ రిజర్వాయరు శంకుస్థాపనోత్సవమునకు హాజరైనందుకును గవర్నరు సన్మానమునకై ఒసగబడిన విందులో పాల్గొన్నదానికి వారిపై చర్య గైకొనవలెనని అ॥ భా॥ కాంగ్రెసుసంఘమునకు శిఫారసుచేసిరి.

యుద్ధనిధికై బలవంతముగా వసూలుచేయు విధానము తీవ్రముగా ఖండింపబడెను.

తాడిపత్రి, సంద్యాల, తిరుపతి మునిసిపల్ సంఘములలో అక్రమముగ ప్రవర్తించిన కొందరు కాంగ్రెసుపార్టీసభ్యులు పార్టీనుండి తొలగింపబడిరి. కృష్ణజిల్లాబోర్డు పరిస్థితులను విచారించుటకై ఈ నెలాఖరులో బందరులో సమావేశమగుటకు తీర్మానించిరి.

రాంఘరుకాంగ్రెసులో 12వేలు లాభంవచ్చుట

52వ కాంగ్రెసుమహాసభ సన్మానసంఘంవారి ప్రకటన

పాట్నా, సెప్టెంబరు 14:— బీహారులో రాంఘరులో 52వ భారతకాంగ్రెసుమహాసభ జరిగినప్పుడు వర్షాలవల్ల చాలా యిబ్బందికలిగినా మొత్తమీద ఖర్చులన్నీపోను 12,591 రూపాయలు మిగిలాయి. మొత్తంఆదాయం రూ 2,77,165-2-0 లు దీంలో విరాళాల వల్ల వచ్చిన మొత్తం 68,561. టిక్కెట్ల అమ్మకంవల్ల వచ్చినమొత్తం 78,501. ఇతరవిధాలుగా వచ్చినమొత్తం 1,30,104

నగర నిర్మాణంనిమిత్తం 80,740 రూపాయలున్ను, నీటిసరఫరా, దీపాలు వీటి రెండిటినిమిత్తం 43,008 రూపాయలున్ను, పాకశాలలలో ఖర్చులనిమిత్తం 37,517 రూపాయలున్ను, వలంటీరులనిమిత్తం 33,402 రూపాయలు; యితర వ్యయాలు 70,407 రూపాయలు మొత్తం 2,64,574 రూపాయలు – అని సన్మానసంఘంవారు ప్రకటించారు. నిన్న సాయంకాలం పాట్నాలో సన్మానసంఘంవారి కడపటి సమావేశం జరిగింది. (అ ప్రె)

శాంతిసేన నేర్పరుపవలెను

గాంధిసేవాసంఘకార్యదర్శి లేఖ

పాట్నా, సెప్టెంబరు 13— అఖిలభారత గాంధిసేవాసంఘమువారి యాజమాన్యమున శాంతిసేన యనుపేర నొక దౌర్జన్య విరహితమగు సేవను ఆయత్తము చేయవలెనని త్సంఘ కార్యదర్శి రాంచీయందలి రాంచీసంఘ కార్యదర్శి కొక లేఖ వ్రాసియున్నాడు. దౌర్జన్యవిరహిత పద్ధతులద్వారా మతికలహములను తొలగించి మతసామరస్యము నేర్పరుచుటకీ శాంతిసేన తోడ్పడునని చెప్పబడుచున్నది. (అ. ప్రె.)

వర్కింగు కమిటీ

నేటి సమావేశం

మహాత్మునకు నాయకులకు సమాధానం

బొంబాయి, సెప్టెంబరు 15:— కాంగ్రెసు వర్కింగుకమిటీ తిరిగి యీ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది. అ. భా. కాంగ్రెసు సంఘ సమావేశంలో రాజకీయ పరిస్థితిమీద చర్చించటం కోసం తయారుచేస్తున్న ఒక్క తీర్మానంమీద యింకా చర్చ జరగాల్సి ఉంది. తీర్మానాన్ని గాంధి మహాత్ముడే తయారుచేసారు. నిన్న మధ్యాహ్నం సమావేశంలో వర్కింగు కమిటీవారు తీర్మాన ప్రధానాంశాలను గూర్చి ఒప్పవలకు వచ్చారు. ఆతీర్మానాన్నే యీ ఉదయం సమావేశంలో చర్చిస్తారు.

(యునైటెడు ప్రెస్)

బొంబాయి సెప్టెంబరు 15:— ఇవ్వాళ మధ్యాహ్నం అఖిలభారతకాంగ్రెసు సంఘసభలో ఉపన్యాసించేతీర్మానంచిత్తు తయారు చేయటానికి యీ ఉదయం వర్కింగుకమిటీ సమావేశమయిందికాని యి కా గాంధిజీకి యితర కాంగ్రెసు నాయకులకు సంపూర్ణ అహింసను గూర్చిన అభిప్రాయభేదాలుతీరలేదని తెలుస్తుంది. ఈ భేదా లెట్లాఉన్నా గాంధిజీ సమయంవచ్చిందనుకున్నప్పుడు సత్యాగ్రహం నడపటానికి అడ్డేమీ ఉండదనుకుంటున్నారు. ఉభయత్ర ప్రధాన సూత్రాలకు భిన్నంకాకుండా ఒక సమాధాన మార్గం కనుగొనటానికి ప్రయత్నాలజరుగుతున్నయి. దేశంలో మహా క్లిష్టపరిస్థితివచ్చినప్పుడు గాంధిజీ కాంగ్రెసు నిర్వహిస్తున్న యేవిధంగా నడవాలో మార్గాన్ని చూపించకపోయినా కాంగ్రెసు సంరంభం యేదోవిధంగా జరుగుతుంది దానియిష్టమని వదిలేయటానికి వీలులేదని వాదించేవారున్నారు.

కాంగ్రెసునాయకులందరికీ ఒక అభిప్రాయం మాత్రం గట్టిగా ఉంది. కాంగ్రెసుదేశం ఆత్మగౌరవాన్ని ప్రదర్శించటానికి యే కొద్దిమంది ముఖ్యనాయకులతో నైనా బ్రిటిషు సైఖరి నధిక్షేపించే సంరంభం ఒకటి ప్రారంభించాలని ఉంది అయితే ఒకసారి ఉద్యమాన్ని ప్రారంభిస్తే కొద్దిలో ఆగుతుందా అనిన్నీ ఉంది అయితే గాంధిమహాత్ముని కలసే యిప్పటికి 12 మాసాలు యే విధమైన సంరంభం లేకుండా గడిచినా, కాంగ్రెసు వాంఛితాలను తోసేసినా, సంధికార్యాలను నిరసించినా యిప్పుడు మాత్రం యేదో యెదురుతిరిగి ఒకనిశ్చయాలనే భావంమాత్రం పూర్తిగా ఉంది

అఖిలభారత కాంగ్రెసు సంఘసభలో తీర్మానాన్ని పండితనెహ్రూ ఉపన్యాసిస్తారని, సర్దారు పటేలు, శ్రీ. సి. రాజగోపాలాచారిగారలు బలపరుస్తారని తెలుస్తుంది.

బొంబాయి, సెప్టెంబరు 14:— ఈవాళ మధ్యాహ్నం 2 గంటలనుంచి రాత్రి 7½ గంటలవరకు మళ్లీ భారతకాంగ్రెసు కార్యసంఘసభజరిగింది నిర్ణయ మేమీ జరగలేదు. చేటి మధ్యాహ్నం సభలో గాంధిమహాత్ముడు దీర్ఘమైన ఉపన్యాసం చేశాడని తెలిసింది తరువాత సభ్యులు విడిగాడిగా చిత్తు తీర్మానాలను వ్రాశారు వాటిలో పక్కొక్క ముసాయిదాను గురించిన్నీ మళ్లీ సభ్యులంతా కలిసి చర్చించారు

రేపు ఉదయం 8 గంటలకు మళ్లీ కార్యసంఘ సభ జరుగుతుంది. ఈలోగా గాంధిమహాత్ముడు వక చిత్తు తీర్మానమును వ్రాస్తాడు రేపుఉదయం జరిగే సభలో దీనినిగురించి చర్చజరుగుతుంది.

ప్రధానతీర్మానంలోని భావాలు ఆమోదించబడుట

రేపు మధ్యాహ్నం 2 గంటలకు భారత కాంగ్రెసుసంఘసభ జరుగుతుంది ఆ సభలో వుపపాదించబడబోయే ప్రధానతీర్మానంలోని భావాలను గురించి కార్యసంఘసభ్యులలో యేకాభిప్రాయం కలిగింది.

8 8 40 వ తేదీని రాజప్రతినిధి ప్రకటనలోని సూచనలను తిరస్కరిస్తూ కడపటిసారి వార్తాలలో కార్యసంఘంవారుచేసిన తీర్మానమును స్థిరపరుచు; పూనాలో భారతకాంగ్రెసు సంఘంవారు దొరతనంవారికి తెలిపిన మరతులతో కూడిన తీర్మానమును రద్దుచేయుట, ప్రస్తుత పరిస్థితులలో మహాత్మునకు యేదియుక్తమో తోస్తుందో ఆపద్ధతిని అవలంబించడానికి మహాత్మునకధికారమిచ్చుట సత్యాగ్రహమును ప్రారంభించక తప్పదని మహాత్ముడు నిశ్చయించినట్టయితే దానిని కొనసాగించుటకు మహాత్మునకు అన్ని అధికారాలను యిచ్చుట. బ్రిటను దొరతనంవారు జర్మనీమీద యుద్ధమును ప్రకటించినప్పుడు దేశంలో అన్నిరాష్ట్రాలలోను సెంటరులోను శాసనసభలన్నీ పనిచేస్తూ వున్నప్పటికి శాసనసభల అనుమతి పొందకుండా ఇండియా దొరతనంవారు ఇండియాకు యుద్ధంతో సంబంధం వుందని ప్రకటించడమే కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించుటకు ముఖ్యకారణమని తీర్మానంలో స్పష్టపరుచుట

విద్యార్థులు - సత్యాగ్రహం

మహాత్ముని హితము

బొంబాయి, సెప్టెంబరు 15:— సత్యాగ్రహ సంరంభం మొదలుపెడితే అందులో విద్యార్థులు పాల్గొనవచ్చునా అనేప్రశ్నకు యివ్వాళటి హరిజన్‌లో సమాధానమిస్తూ "నేనే సత్యాగ్రహసంరంభాన్ని నడిపేటట్లయితే విద్యార్థులు పాఠశాలలను కళాశాలలను వదలి రావలసిందిగా కోరను, అనిధంగా ప్రోత్సాహం చేయను" అని వ్రాశారు.

ఇంకా యిట్లా వ్రాశారు:-

"విద్యార్థులు పాఠశాలలను కళాశాలలను విడిచి రమ్మనటమంటే వాళ్లను అసహాయోద్యమ కార్యక్రమంలో చేరేటట్లు ప్రోత్సహించటమన్నమాట. విద్యార్థులింకా ప్రభుత్వపాఠశాలలలో కళాశాలలలో చదవాలనే మోహంలోనే ఉన్నట్లు మనకు అనుభవంమీద తెలుస్తునేవుంది. ఈ విద్యాసంస్థలంటే వ్యామోహంపోతే మంచిదే కాని అంతమాత్రంవల్ల లాభమేమీ కాకు గన్పించదు. అవిద్యాసంస్థ లుండగా సత్యాగ్రహంలో చేరడానికి విద్యార్థులను బైటికి రమ్మనడంవల్ల హరికి ప్రయోజనంలేదు, ఉద్యమానికి సహాయం జరగదు. అట్లా మానుకొని రమ్మనటం దౌర్జన్యరాహిత్యంతో కూడకున్నది కాదు. ఈసంరంభంలో చేరదలచుకొన్న లేక పాఠశాలలను కళాశాలను వదిలేటట్లయితే యీసంరంభం ఆయన తరువాత గూడా దేశసేవ జేయటానికి సిద్ధంగా ఉండేటట్లయితే చేరవచ్చునాను. ఈదేశంలోని విద్యార్థులకు ఇంగ్లాండులోని విద్యార్థులకు పోలికలేదు. అక్కడ దేశమంతా గూడా యుద్ధంలో నిమగ్నమైంది. మాదేశర్లు విద్యాసంస్థలకుయూనేసారు ఇక్కడ విద్యార్థులు ఆసంస్థల అధిపతులవద్దన్నా పాఠశాలలను కళాశాలలను వదిలేసివస్తారు. (యు. ప్రె)

అ. భా. కాం. సంఘ సమావేశం

మహాత్ముడు మాట్లాడును

బొంబయి, సెప్టెంబరు 15:— ఇవ్వాళ జరిగే అ. భా. కాంగ్రెసు సంఘ సమావేశానికి గాంధిమహాత్ముడ్ని రావలసిందిగా వర్కింగు కమిటీ సభ్యులు బలవంత పెట్టారు. ఆయన సభకు వచ్చి మాట్లాడటానికి గూడా ఒప్పుకున్నారు రాంఘరు కాంగ్రెసులోపలి కాంగ్రెసు సంఘం తీర్మానంచేసిన తరువాత మాట్లాడితే బాగుంటుందనుకున్నారు. కాని సోమవారం మానంరోజు కాబట్టి రేపు తీర్మానం జరిగిన తరువాత మాట్లాడడం అసంభవం. అందుచేత ఇవ్వాళే అ. భా. కాం. సంఘ సభలో మాట్లాడేటట్లు ఒప్పుకున్నారు. (అ. ప్రె.)

సింధు హంతకుడు స్వాధీనమగుట

కరాచీ, సెప్టెంబరు 14:— హెచ్. యస్. పమ్నాని యం. యల్. ఏ. సు, భాగత్ కున్వారాను చంపాడనే జానీజల్వానీ జాకోబాబాను పోలీసు సూపరింటెండెంటుస్వాధీనమయ్యెనని తెలుస్తున్నది. ఆయన్ను జెయిలులోపెట్టి ఆయనవద్దనున్న రివాల్వరు పట్టుకొనిరి. (యు. ప్రె.)

మొదలైన భావాలతో కూడిన తీర్మానమును భారతకాంగ్రెసు కార్యసంఘంవారు రేపు మధ్యాహ్నం భారతకాంగ్రెసు సంఘసభలో ఉపపాదిస్తారు. శాసనసభల అనుమతిని పొందకుండానే ఇండియాకు యుద్ధంతో సంబంధమును ప్రకటించడంవల్లనే కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించవలసి వచ్చింది అనేవాక్యం కూడా తీర్మానంలో వుండవలెనని గాంధిమహాత్ముడు సూచించాడు. కార్యసంఘంవారు దీని నామోదించారు. (అ. ప్రె.)

కాంగ్రెసు సంఘసభలో ఒక్క తీర్మానమే వుపపాదించబడు ననుట

"భారతకాంగ్రెసు కార్యసంఘంవారు రేపు మధ్యాహ్నం భారతకాంగ్రెసుసంఘసభలో భారతకర్తవ్యమునుగురించిన వక్క తీర్మానమును మాత్రమే వుపపాదిస్తారు. పూనాతీర్మానం రద్దుపడిపోతుంది. రేపుఉదయం కార్యసంఘంవారు దాన్ని సక్రమంగా ఖననంచేస్తారు రేపుఉదయం యీతీర్మానం కార్యసంఘసభలో ఆమోదించబడగానే దానిప్రతులను ప్రకటనార్థం పత్రికా విశేషకులకిస్తారు. ఎల్లుండి భారతకాంగ్రెసు సంఘసభలో యీతీర్మానం ఆమోదించబడిన తరువాత ఆసభలోకూడా గాంధిమహాత్ముడు దీర్ఘమైన ఉపన్యాసం చేస్తాడు సభ్యులు 4 తీర్మానాలను ఉపపాదిస్తామని తెలియజేశారు. వాటిలో మూడు కార్యసంఘంవారితీర్మానంలో చేరిపోతాయి. సోషలిస్టులు ఉపపాదించదలచిన తీర్మానం సరియైనదికాదగనక కార్యసంఘంవారి తీర్మానం వక్కటి మాత్రమే భారతకాంగ్రెసు సంఘసభలో ఉపపాదించబడుతుంది. గనక 19వతేదీ సోమవారం సాయంకాలంతో భారతకాంగ్రెసుసంఘసభలో పని పూర్తిఅవుతుంది" అని కార్యసంఘసభ్యులలో వకరు చెప్పారు. (యు. ప్రె.)

మహాత్ముని నాయకత్వం

స్వరాజ్య ప్రయత్నము

నాయకుల ఉపన్యాసములు

బొంబాయి, సెప్టెంబరు 14:— పండిత జవహరలాలుగారు

ఈవాళ సాయంకాలంచోప త్తియునుకమైదానంలో బొంబాయిరాష్ట్రీయ కాంగ్రెసుసంఘంవారు బహిరంగసభను యేర్పాటు చేశారు. ఆసభలో నెహ్రూ, అసఫాలీ, భంజురాంగాంధిగార్లు మొదలైనవారు మాట్లాడారు.

జవహరలాలుగారీ లాగు చెప్పారు:— "స్వరాజ్యమును బడయడానికి కాంగ్రెసువారు గట్టిప్రయత్నం చేస్తారు. గాంధిమహాత్ముడు తప్ప మరెవరూ నాయకత్వం వహించజాలరు గనక ముందు జరగవలసినపనిని మహాత్ముడే నిర్ణయిస్తాడు. కాంగ్రెసువారికివాటిలిమీదను, వారిపద్ధతిమీదను లేశమైనా సానుభూతి లేదుగాని బ్రిటిషువారు ఇండియావిషయంలో అవలంబిస్తున్న పద్ధతిని కాంగ్రెసువారిటుపై సహించడాని కింతమాత్రంఓపిల్లేరు. 1930 లోను 1932 లోను రెండుసారులు కాంగ్రెసువారు సత్యాగ్రహమును జరిపారు. కాని 1940 లో కలిగినపరిస్థితులకూ 1930 1932 ల లోని పరిస్థితులకూ చాలాభేదంవుంది. కాంగ్రెసుమహాసభ గొప్పబాధ్యతతో కూడుకొన్నదిగాని యితర అల్లాటప్పా సంఘాల వంటిదికాదు. కాంగ్రెసువారి నిర్ణయాలతో కోట్లకొలదిప్రజ కు సంబంధంవుంది. కేవలం బడాయిలు కొట్టినంతమాత్రంవల్ల స్వరాజ్యం రాదు. ఇప్పుడు దేశంలో జాతీయతను ప్రతిఘటిస్తున్నశక్తులు చాలాచెలరేగాయి. ఉత్తరకుమార ప్రజ్ఞలవల్ల యీశక్తులు అడగిపోవు. దేశీయులందరు కాంగ్రెసులోచేరి స్వరాజ్యం కోసం గట్టిప్రయత్నం చెయ్యవలెను.

అసఫాలీగారు

తరువాత అసఫాలీగారీలాగు చెప్పారు. నేటి సభలో భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యులు యేయేవిషయాలను గురించి చర్చించారో వాటిని మీకు నేనీసభలో తెలుపవలెనని మీరుకోరడం సహజం. ప్రస్తుతం ప్రపంచంలో జరుగుతూవున్న విషయాలను ముఖ్యంగా యూరపులో బ్రిటను జర్మనీదేశాలకు జరుగుతూవున్న యుద్ధంలో యిటీవల కొన్నికొన్నిజాలనుంచి కలుగుతూవున్న దారుణకష్టాలను మీరు మరచిపోగూడదు. ఇటువంటికష్టాలు బ్రిటనుకు తటస్థించినందుకు భారతీయులందరు అత్యధికమైన సానుభూతిని కలిగివున్నారుగాని యీయుద్ధంలో భారతీయులందరూ దొరతనంవారికి మనఃపూర్వకంగా సర్వవిధాలా సహాయంచెయ్యడానికి తగినప్రోత్సాహమును దొరతనమువారు భారతీయులకు కలుగజేయడంలేదు; పరిగదా అధికమైన నిరుత్సాహమునుకూడా కలుగజేస్తున్నారు. ముస్లిం లీగువారికీ కాంగ్రెసువారికీ యితరవిషయాలలో అభిప్రాయభేదాలున్నప్పటికి ఇండియా స్వతంత్రదేశంగా వుండాలన్న విషయంలోమాత్రం అభిప్రాయభేదాలేవీలేవు కాంగ్రెసుకు ముస్లింలీగుకు యిప్పటివరకు సమాధానం కలుగకుండా ముస్లింలీగువారు చేస్తున్నారేగాని కాంగ్రెసువారు చెయ్యడంలేదు. యుద్ధం ముగిసినతరువాత స్వపరిపాలన కలిగివుండడానికితక్కిన అన్నిదేశాలతో పాటుగా ఇండియాకుకూడా హక్కువుందని వెంటనే బ్రిటను దొరతనంవారు ప్రకటించవలెను. యుద్ధంముగిసేవరకు సెంటరులో జాతీయప్రభుత్వమును యేర్పరచవలెను.

భంజురాం గాంధిగారు యీలాగు చెప్పారు. "భారతస్వరాజ్యంకోసం తమవిధిని నెరవేర్చడానికి సరిహద్దురాష్ట్ర ప్రజలందరు సిద్ధంగా వున్నారు." (అ. ప్రె.)

ఉపవాసాలు - అహింస

విమర్శకులకు మహాత్ముని సమాధానం

బొంబయి, సెప్టెంబరు 15:— "ఉపవాసాలన్నీ అహింసతో గూడుకున్నవి కావా" అనేప్రశ్నకు సమాధానం చెపుతు యివ్వాళ హరిజన్‌లో గాంధిమహాత్ముడిట్లా వ్రాసారు:—

"ఉపవాసాలను ఆ నిబంధనలప్రకారం చేసేటట్లయితే నిజంగా అహింసతో గూడుకున్నవే. అందులో నిర్బంధానికేమీ అవకాశంలేదు. నా మిత్రులెవరైనా తప్పుదారినిపోతుంటే నేను అయన్ను బాగుచేయటానికి, అయనలో సదాలోచన యేర్పడటానికి ఉపవాసంచేసేటట్లయితే ఆయనమీద ప్రేమచేత నే అట్లాచేస్తున్నాను. అయితే అందులో గూడా ప్రమాదం ఉందని ఒప్పుకుంటాను. ఉపవాసం ఫలం పోగానే ఆయన మళ్ళీ యథాప్రకారం కావచ్చు. అప్పుడు మళ్ళీ నేను ఉపవాసం చేయగలను. ఈ విధంగా వ్యాపేక్షప్రభావం యెక్కువవుతున్న కొద్దీ నా మిత్రుడు దుర్మార్గములనుండి పూర్తిగా విముక్తుడై నాగా వలెను. లేదా, ఈ ఉపవాసాలు ఎప్పుడు చేసేవే గదా అని మొద్దుబారినా ఉపవాసాలను లెక్కచేయకుండానైనా పోవలెను. (యు. ప్రె)

బొంబాయి, సెప్టెంబరు 15:— మదరాసు కార్పొరేషను

ఆంధ్రదేశ వార్తలు

రాయదుర్గం

సెప్టెంబరు 11:—రాయదుర్గం పౌరుల ఉపయోగార్థము పంచాయతిబోర్డువారు రేడియోను తెప్పించి పురప్రముఖులను పౌరుల నాహ్వానించి బళ్లారిజిల్లాకలెక్టరుగారగు శ్రీ ఎ. డి. క్రౌంబి, సి. బి. ఇ, ఐ. సి. యస్. గారిచే ప్రారంభోత్సవము చేయించిరి. (ఒ. వి)

వెద్ధగోపవరము

మధిరితాలూకా వెద్ధగోపవరములో నుండు శ్రీ ఆంధ్రభాషోద్ధారక ప్రథమ వార్షికోత్సవము శ్రీ మామునూరి నాగభూషణరావుగారి అధ్యక్షతను ఈనెల 11 తేదిని జరుపబడెను. పుప్పల వెంకటేశ్వరశాస్త్రి, అధ్యక్షులు గనుకుడుముల జములారెడ్డిగారు, కార్యదర్శిగను దివాకరునియజ్ఞనారాయణశాస్త్రిగారు సహాయ కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. (ఒ. వి.)

చెరుకుపల్లి

సెప్టెంబరు, 12:—శ్రీ తిలకు మెమోరియల్ చెడుగుడు స్పోర్ట్సు 4-10-40 తేది నుంచి ప్రారంభించబడును.

కోనేటిపురం శ్రీ వేణుగోపాల జాతీయగ్రంథాలయ జనరల్ బాడి మీటింగు శ్రీయుత అళ్లమూడి వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతక్రింద జరుపబడి శ్రీ పిల్లలమర్రి ఆంజనేయులుగారి మరణమునకు సంతాపించు వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు తీర్మానించిరి. జిల్లాబోర్డు వారిని పంచాయతీబోర్డువారిని గ్రంథాలయమునకు కొంతగ్రాంటుయివ్వవలయునని కోరుచూ తీర్మానించిరి. (స్వ. వి.)

పాలకొండ

సెప్టెంబరు 11:— జమైకా జన్మ సమగ కలిగి మాన్ చెస్టరు సర్వకళాశాలయందు పట్టభద్రదిరుదును నంది 1925 సం॥రమునుండి నేటి వరకు ప్రపంచమంతటను కాలివడకను లక్ష్యమైస్థిరిగిన శ్రీ కుమారరెడ్డి హెర్షలు గారు నిన్నటి దినము పాలకొండకు విచ్చేసిరి. సాయంకాలము 4 గంటలకు స్థానికహైస్కూలునందు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. వి. జోగారావుపంతులుగారు సభకేర్పాటుచేసి సభ్యుల కెరుకపరచిరి. శ్రీ రెడ్డిగారు తమ జీవితము, కోరికలు, ఫలితములు, ప్రపంచానుభవము, లోకజ్ఞానము తో గూడిన వివరములు సుమారు ఒకగంటకాలము ఆంగ్లమున చక్కని ఉపన్యాసము కావించిరి. (స్వ. వి.)

తాడికొండ

సెప్టెంబరు 10:—ఈ గ్రామములో 7, 8 తారీఖులయందు రిఫెషరీకోర్సు సందర్భములో నుంటూరు రేంజి, అడిషనల్ జూనియర్ డిప్యూటీ యినస్పెక్టరుగారైన శ్రీ సి. శ్రీనివాసరావు గారు విచ్చేసి జాగ్రఫీ పాఠములను చెప్పిరి.

తరువాత హిందూదేశ చరిత్ర పాఠమును గూడ బోధించిరి. సుమారు 40 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు హాజరైరి.

ఈ గ్రామబోర్డు హయ్యర్ యెలిమెంటరీ బాలుర పాఠశాలలో పనిచేయుచున్న ఫస్టు అసిస్టెంటుగారైన శ్రీ వేమూరి సూర్యప్రకాశరావు గారిని అకస్మాత్తుగా చినగంజాం బోర్డు హయ్యర్ యెలిమెంటరీ బాలుర పాఠశాలకు బదలాయింపుచేసిరి. పాఠశాల ఉన్నతస్థితిలోనికి వచ్చుచున్న సమయములో యిటువంటి ఉపాధ్యాయుని యీ పాఠశాలనుంచి బదలాయించినందుకు ఊరివారు విచారించుచున్నారు. (ఒ. వి.)

బరంపురం

సెప్టెంబరు 12:— గత 7-9-40 వ తేదీని హింజిలి గ్రామమునకు 2 మైళ్ల దూరములో నున్న మెకొరొజొలా అనే ప్రాంతములో సబ్ ఇన్స్పెక్టరు (బరంపుం, హింజిలి) కొంత మంది పోలీసుసిబ్బందితో వెళ్లి ఒకయిల్లు సోదా చేయుచుండగా, దుండగీండ్రు కొందరు వీరిని అటకాయించిరి. దొంగల నాయకుడు పోలీసు వారిమీదికి లారీలతోను కత్తులతో తిరగబడి నట్లును, ఒక పోలీసువానికి గట్టిదెబ్బలు తగిలి చనిపోయినట్లుకూడా తెలియుచున్నది. మరొక కాన్స్టేబిలుకు కూడా తీవ్రముగు దెబ్బ తగిలెను. సర్కిల్, సబ్ ఇన్స్పెక్టరులకూ లాఠీదెబ్బలు తగిలెను. ఈ భోగట్టా తెలియగానే జిల్లా మేజస్ట్రేటు పోలీసు సూపరింటెండెంటు రిజర్వుపోలీసులతోసహా వెళ్లిరి. దుండగీండ్రలోని ఒకరు అరెస్టు కాబడిరి. మిగతావారిని గూర్చి దర్యాప్తుచేయుచున్నారు.

గతదినము సాయంత్రము ఆరుగంటలకు శ్రీ ఆంధ్రభాషాభివర్ధనీ సమాజములో శ్రీ బి. వి. నరసింహస్వామిగారు శ్రీ సాయిబాబా, రమణమహర్షి గార్లనుగూర్చి, తమ అనుభవమును సంపుటీకరిస్తూ ఉపన్యసించిరి సాయిబాబా గారికి రమణమహర్షి గారికి భేదములేదని, లక్షలకొలది జనులచే వీరు ఆరాధింపబడుచుండిరని, అనేక రోగములనుమాన్పి, అద్భుతములు ఎన్నో కనబరచిరని, చెప్పిరి. మహిళామండలివారికికూడా వీరు తమ అభిప్రాయములను వెలిబుచ్చిరి.

శ్రీ. ఎమ్ ఎస్. పాణిగ్రాహి గారు నిన్నటి తెల్లవారుజామున బంధుమిత్రాదులను వీడి పరమపదించిరి. వీరి మరణము బరంపురానికి, ఒరిస్సాకు కొంతవరకు కొరతయే అని చెప్పవచ్చును. రాజకీయాల్లో వీరు మితవాదులు. ఓడ్రాభిమానము మిక్కుటముగాకలదు. ఉత్కళరాష్ట్ర సంపాదనసమరములో వీరు బహుకృషి చేసిరి. ఉత్కళ యూనియన్ సభకు ఒకదఫా అధ్యక్షత వహించిరి. ధారాకోట ఎస్టేటు వకీలుగా గత 20 సంవత్సరములై పనిచేయుచుండిరి. (స్వ. వి.)

కారుచేడు

సెప్టెంబరు 13:—మాగ్రామమునందు ప్రముఖులలో నొకరగు ధర్మవరపు రాఘవయ్యగారు యీనెల 10 తేది సాయంత్రం 6 గంటలకు హఠాత్తుగా నుండె ఆగిపోయి మరణించిరి. (ఒ. వి)

హొసవేట

సెప్టెంబరు 10:—ఇచ్చటి రైతులు మొన్నటిదినము శ్రీ పంతుల రామచంద్రరావుగారి అధ్యక్షతక్రింద ఒక సమావేశమును గావించి ప్రభుత్వమువారు ఈ సంవత్సరమునకుగాను జవారి చెఱుకునకు టన్ 1 కి 12-8-0 చొప్పునను, వరైటి చెఱుకునకు టన్ 1 కి 13-0-0 చొప్పునను ఫ్యాక్టరీవారు కొనులాగున కనిష్ఠధరను నిర్ణయించులాగున ప్రార్థించుచూ ఒక తీర్మానమును గావించుచూ ఈ విషయమున ప్రభుత్వమువారివద్దకు రాయబారము పెడలుటకు గాను ఒకకమిటీని ఏర్పాటు గావించిరి.

స్థానిక గవర్నమెంటు హైస్కూలింగు పాఠశాలయందున సహాయోపాధ్యాయులుగా వుండిన శ్రీ మాధవరావుగారు రాయదుర్గము రేంజిస్కూళ్ల డిప్టీఇన్స్పెక్టరుగా మార్పును పొందిన సందర్భమును పురస్కరించుకొని వారిపిడ్కోలు సందర్భమున ఉపాధ్యాయులును, విద్యార్థులును వారికి అల్పాహారపు వుందునొసగి సత్కరించిరి. (స్వ. వి.)

శ్రీకాకుళం

11-9-40 తేదీని హైస్కూలు గాంధీభవనములో శ్రీ రావుసాహెబు కోకా అప్పారావు నాయుడు బి. ఎ. బి. యల్. గారధ్యక్షతను శ్రీకాకుళం పౌరులు శ్రీకాకుళం గవర్నమెంటు హాస్పటల్లో హానరరీ అసిస్టెంటు సర్జనును నియమించుటనుగూర్చి చర్చించుటకు సమావేశమైరి.

సబ్‌కలక్టరు శ్రీ యస్. ఏ. అయ్యంగారు, సబ్‌జడ్జీ బండారు అప్పారావు నాయుడుగార్లు తదితర ప్రభుత్వోద్యోగులు సభ నలంకరించిరి.

శ్రీ వెంట్రా ప్రగడ సూర్యారావు పంతులు గారు యీ సమావేశమును ఆర్డరైజు చేయుటలో గల ముఖ్యోద్దేశములను తెల్పిరి.

ప్రభుత్వంవారు గవర్నమెంటు డాక్టర్లను తొలగించి వారిస్థానే ఆనరరీ డాక్టర్లను వెయ్యాలని తలపెట్టి తయారుచేసిన ఆస్పత్రుల లిస్టులో నుండి శ్రీకాకుళం ఆస్పత్రిని తొలగించవలెనను తీర్మానమును శ్రీ రమణయ్యశెట్టిగారు ఉపపాదించగా అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను.

* * *

వర్సన్నపేటలో మూడున్నర సంవత్సరములుగాయున్న శ్రీ శంకర వెంకటబాలకృష్ణారావుయను ఓవర్సీరుగారు విశాఖపట్నం హెడ్ క్వార్టర్సులోయుండి, సికడాం, నిమ్మలవలసకు ఓవర్సీరుగా ట్రాన్స్ఫరు కాబడినందున వర్సన్నపేట క్లబ్ వారున్ను, యింజనీరుస్టేపున్ను, స్థానిక పురజనులున్ను విందులుగావించిరి. (స్వ. వి)

కడప

శ్రీ సత్యమూర్తిగారు రానున్నారు

సెప్టెంబరు 13:—చెన్నపురి మేయరు శ్రీ మాన్ ఎస్. సత్యమూర్తి ఎస్. ఎల్. ఏ. (సెంట్రల్) గారు కడపకు ఈనెల 22 తేదీ బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో వచ్చెదరు. సాయంకాలము బహిరంగ సభలో ఉపన్యసించెదరు. 23 తేదీ ఉదయం 8-30 గం. కడప జిల్లాబోర్డువారు జిల్లాబోర్డు సమావేశభవనములో సన్మానపత్రము సమర్పించెదరు.

* * *

సెప్టెంబరు 13:—కడపజిల్లా జడ్జిగారైన శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్యం అయ్యర్ గారు స్థానిక న్యాయవాదుల సభలో యుద్ధసహాయము నుగూర్చి ఉపన్యసించిరి. ఆర్థిక సహాయమును కోరిరి. వెంటనే రూ 800 చందా వేయబడెను. జిల్లాకలెక్టరుగారును, జిల్లా మున్‌సబ్ గారును హాజరైయుండిరి.

* * *

రావుసాహెబ్ జే. బాలాజీరావు బి ఏ. రిటైర్డు డిప్యూటీ కలెక్టరుగారు శివగంగ సంస్థానమునకు ఆసిస్టాంటు దివానుగా అక్టోబరు 1 తేదీ నుండి నియమించియున్నారు. (స్వ. వి)

కుప్పం

13-9-40 తేదీ శుక్రవారం నిన్నటి దినం సాయంకాలము 5-0 గంటలకు కుప్పం జి. వెంకటేశం శెట్టిగారి మండిలో కుప్పం కోఆపరేటివ్ స్టోర్సు ప్రారంభింపబడెను. ప్రారంభోత్సవము జిల్లాబోర్డుమెంబరు శ్రీ. యల్. సుందర రాజ అయ్యంగారు వారు జరిపిరి. పురప్రముఖులు ఆసేకులు విజయము చేసియుండిరి.

* * *

పట్టణ కోపరేటివ్ బ్యాంకు ఎన్నికలు జరిగెను. శ్రీ. వి. సుబ్రహ్మణ్యం శెట్టిగారు అధ్యక్షులు శ్రీ. ఏ పి వజ్రవేలుశెట్టి ప్రధానకార్యదర్శి శ్రీ. చంగలరాయశెట్టి శ్రీ. యస్. యు. మహమ్మద్ సాహెబు శ్రీ. డి. రామబ్రహ్మండైరెక్టర్లుగా ఎన్నుకొనబడిరి.

* * *

చిత్తూరు జిల్లాలో హిందుస్థాన్ స్కౌట్సు అసోసియేషన్ స్థాపించుటకుగాను ఈనెల 17 వ తేది మంగళవారం సాయంకాలం 6 గంటలకు చిత్తూరులో కాంగ్రెస్ భవనమున స్కౌటర్ల సమావేశ మొకటి జరుగును. హిందుస్థాన్ స్కౌట్సు అసోసియేషన్‌లో సభ్యులుగాచేరు వారందరును ఆ మీటింగునకు రావలెనని జిల్లా స్కౌటర్లను ప్రార్థించుచున్నాను." అని శ్రీ. యల్. సుందరరాజ అయ్యంగారు తెల్పుచున్నారు. (స్వ. వి.)



కాటుపుత్తూరు జమీందారు రావుబహదరు కె. సి. సప్తరుషి రెడ్డిగారి కుమారుడు కె. యస్. ప్రసన్న చిదంబర రెడ్డికిని, బుచ్చిరెడ్డిపాలెం జమీందారు శ్రీ డి. రామిరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి వెంకటసుబ్బమ్మకును మొన్న సాయంకాలము మద్రాసులోని వనపర్తి జమీందారుగారి భవనమున వివాహము జరిగినది. అనేకమంది ప్రముఖులు ఈ వివాహమునకు వచ్చియుండిరి.

గవర్నమెంటు టెట్టెలు ఇన్స్టిట్యూట్ ఆంధ్రవిద్యార్థులలాడ్జి శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారిచే 7 వ తేదీ ప్రారంభం చేయబడెను.

విజయనగరము

సెప్టెంబరు 11:—8-9-40 తేది సిటీక్లబ్బునందు శ్రీ బుర్రా శేషగిరిరావు పంతులుగారి అధ్యక్షతక్రింద సభజరిగెను. నేలంవాస్తవ్యులు శ్రీ బి. వి. నరసింహస్వామి (పూర్వ ఎమ్. ఎల్. సి.) గారు సహోజ్జి బాబాగారిగూర్చి ఉపన్యసించిరి.

* * *

9-9-40 తేదిని ఆంగ్లకళాశాల భవనమునందు శ్రీ బుర్రా శేషగిరిరావు పంతులుగారి అధ్యక్షతను సభజరిగెను. శ్రీ బి. వి. నరసింహస్వామి గారు "రమణమహర్షి" గూర్చి ఉపన్యసించిరి. (స్వ. వి.)

పెడన

సెప్టెంబరు, 10:—నిన్నరాత్రి శ్రీ ఉమామహేశ్వర గ్రంథాలయానుబంధ భట్టవనుంధరాదేవి వయోజన విద్యాలయసంఘ యాజమాన్యమున మద్రాసు వాస్తవ్యులు ఉత్తరదేశ పర్యటనమును సల్పిన విద్యాధికులగు శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, యమ్. యే. బి. యల్. గారు శ్రీ కంఠంసేని శ్రీ రంగనాయకులుగారి అధ్యక్షతను ప్రాకృతతీచి ఖండములందలి వివిధ తెగల సాంప్రదాయములను మానవజీవితోద్దేశ్యములను గంభీరోపన్యాసము గావించిరి. అభ్యర్థిత్వైహికాది జీవితముల వైఖరివిశేషముల నత్యంతా కర్షణీయముగ వాగ్ధరిచే శ్రోతల నాస్వాదింపజేసిరి. తదుపరి స్థానికప్రముఖులగు శ్రీ నందివాడ సత్యనారాయణపంతులు, యం. యే. రామారావు పంతులు, బి. ఏ శ్రీ పతి పండితారాధ్యుల మహాదేవయ్య అయ్యవారు మున్నగువారు ఉపన్యసించిరి. (ఒ. వి.)

నరసారావుపేట

సెప్టెంబరు 11:—మా పట్టణ పురపాలక సంఘ సమావేశము మొన్నటి సాయంత్రము పురపాలకాధ్యక్షులు శ్రీ పాటిబండ్ల సుబ్బారావు నాయుడుగారి అధ్యక్షతను జరుపబడి, కమీషనరుగారిచే ప్రవేశపెట్టబడిన సాధారణ విషయములను చర్చించిన పిదప, కొలదిదినములలో యీ పట్టణమునకు రానున్న గుంటూరు జిల్లా రోమన్ కాథలిక్ బిషప్ రెవరెండు పాతకమూరి థామస్ డి. డి. గారికి స్వాగతపత్రమును సమర్పించుటకు యేకగ్రీవముగా ఆమోదింపబడినది.

ఈ పట్టణ పురపాలకోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీ తురుమెళ్ల నరసింహారావుగారిని చీరాల పట్టణ పున్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నుండుటకును, అచ్చట పున్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీ పింగరాజు సుబ్బారావుగారిని యిచ్చటకు బదిలీ చేయుచూ యీ విషయమై తమ అనుమతిని తెలుపవలసినదని పురపాలక సంఘము వారికి గౌర్నమెంటువారు గడచిన వారమున వుత్తరువులు పంపినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

కోవెలకుంట్ల

సెప్టెంబరు 9:—నిన్నసాయంత్రం ఉద్యోగస్థుల సంఘ యాజమాన్యమున జరిగిన సభలో శ్రీమాన్ పాణ్యం రామయ్యగారు గీతారహస్యము, దానివలని ముక్తిమార్గమును విపులముగా ఉపన్యసించిరి.

కర్నూలుజిల్లా డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుగారగు శ్రీమాన్ బి. వి. సుబ్బారెడ్డి బి. యె. బి. యల్. గారు ఇక్కడకువచ్చి ఈ కోయిలకుంట్ల గ్రామం ఆదియాంధ్రులు పెట్టిన మహాజరుప్రకారం డిస్ట్రిక్టుబోర్డుకు చెందిన స్థలములో కొంత నొసంరోడ్డుప్రక్కలో నిచ్చుటకు ప్రయత్నము చేయుదునని వాగ్దానం చేసిరి.

ఈ తాలూకా తహసీలుదారుగారును, సుమాస్తాలును యుద్ధనిధికి అల్లూరు, మాయలూరు, నొసం మొదలైన గ్రామములు తిరిగి డబ్బు వసూలు చేయుచున్నారు. (ఒ. వి)

బరంపురం

సెప్టెంబరు 10:—స్థానిక దివ్యజ్ఞాన సమాజ సభ్యులు గత దినము ప్రాఫెట్ జొరాస్టరు వారి జన్మదినోత్సవము రావుబహదూర్. ఎమ్. వి. అప్పారావు (జిల్లా దివ్యజ్ఞాన సమాజ ఆర్గనైజింగ్ కార్యదర్శి) గారి గృహమునందు దివ్యముగా సలిపిరి. ప్రార్థనతో ఉత్సవ మారంభించబడెను. జొరాస్టరుగారి జీవితములోని కొన్ని ముఖ్య ఘట్టములు, వారి సందేశములు చదివి వినిపించబడెను. అనంతరము ఆహారము వీడలకు బియ్యము పంచుటతో కార్యక్రమము ముగిసెను.

* * *

గత 8-9-40 వ తేదీని యుద్ధములో మిత్రమండలివారికి జయముకలుగుటకును, ప్రపంచములో శాంతి నెలకొనుటకును ఇచ్చటి అన్నిమతములలోను, చర్చీలలోను, మశీదులలోను ఆలయములందును ప్రార్థనలు సలుపబడెను.

* * *

అస్కా కాథలిక్ చర్చిలో స్పెషల్ సర్వీసు

అస్కా స్థానిక కాథలిక్ చర్చిలో హోలీ ఫాదర్సు ఆజ్ఞప్రకారము 8-9-40 వ తేదీ ఉదయము రెవరెండు. ఎఫ్ ఆర్. వేలెన్ టైన్ వెరోనా, డి. డి. సి. ఎమ్. గారిచే స్పెషల్ సర్వీసు ఆచరించబడెను. ఒరియా భాషలో వారు ప్రార్థన ప్రకాండ పలికిరి. (స్వ. వి.)

* * *

సెప్టెంబరు 11:— నిన్నటిదినము శ్రీ సీతారామ విలాస్ సినీమా హాలులో స్థానిక ఆంధ్ర డ్రెమెటిక్ ఎసోసియేషన్ వారిచే ఉపాపరిణయము ప్రదర్శించబడెను. సావిత్రి, మాలతీమాధవం తెలుగుటాకీలలో అత్యుత్తమముగా నటించిన మిస్. యస్. లక్ష్మీభాయి ఉమపాత్ర ధరించిరి. (స్వ. వి.)

రేలంగి

సెప్టెంబరు 12:—నిన్నటి దినమున జిల్లాబోర్డు సభ్యులగు శ్రీమతి ముప్పూరి చుక్కమ్మగారి అధ్యక్షతను మాతా శిశుసంరక్షణాలయ భవనమున స్త్రీలసభ జరిగెను. సుమారు 500 మంది స్త్రీలు సభాభవన మలంకరించిరి.

మాతా శిశుసంరక్షణాలయ ప్రమిడ్ వైఫ్ గారగు ఐ. కెంపురత్నంగారు అధ్యక్షురాలు చుక్కమ్మగారిని సభ్యురాండ్ర కెరుకపరచుచు ఆమెయొక్క త్యాగసౌశీల్య దేశభక్తులను కొనియాడిరి.

శ్రీమతి చుక్కమ్మగారు స్త్రీలు, విద్య, ఘోషాపద్ధతి నిర్మూలనము, ఆరోగ్యము, శిశుపోషణ మొదలగు నిత్యకృత్యములలో పాటుపడవలసిన వివిధవిషయములను గురించి సుమారు 3 గంటలు గంభీరోపన్యాసము గావించిరి. (ఒ. వి.)

కర్నూలు

సెప్టెంబరు 10:— మొన్నటిదినం జరిగిన తాలూకా ఉపాధ్యాయ సంఘసమావేశములో డా॥ జానుగారు, "యుద్ధములో భారతదేశము ఇంగ్లండుకు సహాయము చేయవలెను" అను శీర్షిక క్రింద ఉపన్యసించిరి.

జిల్లా విద్యాశాఖాధికారియగు ఏ. పద్మనాభరెడ్డిగారు సమావేశమునకు అధ్యక్షతవహించిరి. * * *

కర్నూలు భారత సేవాసంఘముయొక్క వార్షికసమావేశము ఆదివారంజరిగి కే. రామచంద్రరావు, బి. ఏ. బి. యల్ అధ్యక్షుడుగను ఎ. బిందుమాధవరావు, బి ఏ బి. యల్. కార్యదర్శిగను యెన్నుకొనిరి. కార్యనిర్వాహకవర్గమునకు నాగోజిరావు, సి. హనుమంతరావు, చిత్తారు రామయ్యగార్లు యెన్నుకోబడిరి.

* * *

కర్నూలుజిల్లా హెల్తుయిన్‌స్పెక్టర్ల సమావేశసందర్భములో కర్నూలు మున్సిపల్ హెల్తు ఆఫీసరగు వి. నారాయణరెడ్డిగారు నూతనప్రజారోగ్యచట్టమునుగురించి ఉపన్యసించిరి. (స్వ వి)

భీమునిపట్టణము

సెప్టెంబరు 11:—ఈనెల 6 వ తేదీని తోట వీధిలో నొకనికి కలరా తగిలెను. అది క్రమముగా ఎనవపేటకు వ్యాపించెను. ఇప్పటివరకు 9 గురికి ఈ వ్యాధి తగిలెను. అందులో 5 గురు చనిపోయిరి. మునిసిపల్ కమీషనరు జనాబ్ హైదరాలీ ఖాన్ సాహెబుగారు వ్యాధి వ్యాపింపకుండా అహోరాత్రములు కష్టపడి ప్రయత్నము చేయుచున్నారు. స్థానిక గవర్నమెంటు హాస్పిటల్ మెడికల్ ఆఫీసరు డా॥ వి. సుబ్బరామయ్యగారు కలరా ఆఫీసరుగాను, మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టరు కలరా ఇన్‌స్పెక్టరుగాను నియమింపబడిరి. కలరా డ్యూటీనిమిత్తము ప్రత్యేకముగా నొక డాక్టరును ఒక శానిటరీ ఇన్‌స్పెక్టరును నియమించుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. మ్యునిసిపల్ పార్కు పాఠశాలలన్ని మూసివేయబడినవి. సుమారు 2 వేలమందికి నూదిమందు ఇవ్వబడెను. పట్టణములోని ప్రజలందరికి నూదిమందు ఇచ్చుటకు ఏర్పాటులు చేయబడుచున్నవి. నూతులన్నిటిలోను మందు కలపబడెను. కాఫీహోటళ్లలోను భోజనహోటళ్లలోను తినుబండారములను ఈగలు ముసరకుండగను, చుట్టుప్రదేశములు అత్యంత పరిశుభ్రముగా నుంచునట్లు నుయజమానులు హెచ్చరింపబడిరి. కమీషనరు డాక్టరు, సేనిటరీ ఇన్‌స్పెక్టరుగార్లు వ్యాధి వ్యాపింపకుండా ఎక్కువ శ్రమపడి గట్టి ప్రయత్నములు చేయుచున్నారు.

* * *

చెన్నరాజధాని జనాభాలెక్కల సూపరింటెండెంట్ డి. హెచ్. ఎల్‌విన్‌దొరగారు ఈనెల 9 వ తేదీని ఈ పట్టణమునకు వచ్చి తాలూకాఫీసులో జనాభాలెక్కల సూపర్‌వైజరులు, ఛార్జి సూపరింటెండెంటులకు పని చేయువిధానము గురించి వక్కాణించిరి. మునిసిపాలిటీలో జనాభాలెక్కలు పూర్తిఅయినది. ఈ పని చాలా బాగుగా జరిగినందుకు ఎల్‌విన్ దొరగారు తమ సంతసము వెలిబుచ్చిరని తెలియుచున్నది. (స్వ. వి.)

నూజివీడు

సెప్టెంబరు 12:—ఈ తాలూకాలోని పేద కూలీలందరు కలసి ఈ నెల 25 వ తారీఖున శ్రీ డిప్యూటీ కలెక్టరుగారి సన్నిధిని, తమ కష్టనిష్ఠురములు, కనీసపుకోర్కెలు తెలుపుకొనుటకై నిశ్చయించుకొనిరి. వీరి ప్రచారము ప్రతిపల్లెయందు విరివిగా జరుగుచున్నది. యిప్పటికి సుమారు ఐదువేలమంది కూలీలు హాజరుకావచ్చునని తేలుచున్నది.

* * *

శ్రీ మీర్జాపూర్ రాణీగారు ఐదుసంవత్సరములకు తరువాయిగా మరల మదరాసునుండి నూజివీడు విచ్చేసిరి. కాని లోగడ యిక్కడ వున్న మేనేజరుగారు, ఆఫీసుతోసహా వెంటనే మదరాసు వెళ్లిపోయిరి. టపాలు మదరాసుకే వెళ్లుచున్నవి. ఎస్టేటు రైతులమొరలు ఇక్కడ వినువారు లేరు. స్వయముగా చెప్పుకొన వీలు లేదు. ఈ విషయములన్నియు రైతులు శ్రీ రాజావారికి తెలుపుకొనుచు మహజర్లు పెట్టుకొనినట్లు, శ్రీ వారి ఆఫీసు వెంటనే నూజివీడికి మార్చవలసినదిగా కోరుకొన్నట్లు తెలియుచున్నది. * * *

నూజివీడు పట్టణకాంగ్రెసుసంఘము, జనాబ్ కొత్వాలు అబ్బాసల్లీసాహెబ్‌గారి అధ్యక్షతను సమావేశమయ్యెను. సభలో ఇండియామంత్రి వైస్రాయి ప్రకటనలపై అసమ్మతులు తెలిపిరి. తాలూకాలో శాంతిసైనికుల నేర్పరచుటకైన సమాలోచనలు జరిగెను. (స్వ. వి.)

గుడివాడ

సెప్టెంబరు 10:—కవిసోదరులయందన్యోన్యమైత్రిని పెంపొందించుటకును, సారస్వతాభివృద్ధికి వలయుమార్గములనారయుటకును, యీపట్టణములోను, పరిసర గ్రామములలోను గల కవిసోదరులు మొన్నటిదినము శ్రీ డాక్టరు ఏలూరు రాజగోపాలరావుగారి చికిత్సాలయమున సమావేశమై ఆంధ్రసారస్వత మండలి యనుపేర నొక సంఘమును స్థాపించిరి. ఈమండలికి శ్రీ కలశపూడి శ్రీశైలం పంతులు బి. ఏ. గారు అధ్యక్షులుగను, శ్రీ కాకాని నరసింహారావుగారు కార్యదర్శిగను నెన్నుకొనబడిరి. కార్యనిర్వాహక సంఘసభ్యులను యెన్నుకొనబడిరి.

* * *

ఈమహాసంగ్రామమునందు బ్రిటనుకు విజయముచేకూరుటకుగాను స్థానిక సి. యం. యస్. చర్చిలో రెవరెండు డబ్లియు. టి. సిమియన్ గారిచే ప్రత్యేకప్రార్థనలు జరుపబడెను. రెవరెండు కే. డానియల్ గారు పీఠికదోడ్పడిరి. బ్రిటను జాతీయగీతముతో సమావేశము సమాప్తిజెందెను.

* * *

గుడివాడ రేటుపేయర్ల సంఘమువారు అధ్యక్షులగు శ్రీ నందివాడ రాజగోపాలపంతులుగారి యాజమాన్యమున సమావేశమై వెంకటేశ్వర్లు చెర్వుగట్టునున్న పార్కుకులోగడ చెర్వుప్రదేశమును సుమారు 25 ఎకరముల యీవాంఛూమిని దానముగానొసగిన శ్రీభాగవతుల వెంకటేశంగారి పేరిటను, గౌరీశంకరపురంలో గల మ్యునిసిపలు పార్కుకు ఆపేటలో పేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామివారి పేరిట గౌరీశంకర పార్కు అనియు నామకరణముచేయుట యుక్తమని తీర్మానము గావించిరి. మ్యునిసిపల్ సంఘమువారు యీపార్కులకు యితరుల పేర్లను పెట్టునటుల తెలియవచ్చుటచే యీతీర్మానము గావింపబడెను.

* * *

గుడివాడ పట్టణములో గ్రంథాలయ సంఘమును స్థాపించు నుద్దేశ్యముతో గ్రంథాలయోద్యమాభిలాషులు నిన్నటి సాయంకాలము బోర్డు హైస్కూలులో దళిక వెంకటేశ్వరరావు అడ్వకేటుగారి అధ్యక్షతను సమావేశమై గుడివాడ గ్రంథాలయసంఘము నేర్పాటుచేసిరి.

ఈ సంఘమునకు శ్రీ తుమ్మల సీతారామ బ్రహ్మం చౌదరి బి. ఏ. బి. యల్. మ్యునిసిపల్ చైర్మన్, అధ్యక్షులుగను, శ్రీ దళిక వెంకటేశ్వరరావు బి. ఏ. బి. యల్., తాడివాడ రామమోహనరావు బి. ఏ., యల్. యల్. బి. గారలు కార్యదర్శులుగను, శ్రీ తుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తి పంతులు, గూడూరు రామచంద్ర, కోడూరు శేషశాయి, డాక్టరు గురురాజు, కరెడ్ల నరసింహం బి. ఏ. గారలు మొదలగు వారలు ఉపాధ్యక్షులగను, తుమ్మలపల్లి రాజగోపాలరావు బి. ఏ. బి. యల్., శివలెంక మల్లేశ్వరం బి. ఏ. బి. యల్., కేతవరపు లక్ష్మీనరసింహారావు, వెల్లంకి రామదాసు చౌదరిగార్లు మొదలగువారు కమిటీ సభ్యులుగను నెన్నుకొనబడిరి. ఈసభను కృష్ణామండల గ్రంథాలయ సంఘాధ్యక్షులగు శ్రీ పేకేటిమల్ల రామచంద్ర రావుగారు ప్రారంభించిరి. (స్వ. వి.)

శ్రీ గోవిందదాసుగారి విరాళము

ఆంధ్రరాష్ట్ర హరిజనసేవకసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మాగంటి బాపినీడుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

శ్రీ డి. గోవిందదాసు యం. యల్. ఏ. గారు ఆలూరులో హరిజనసేవక సంఘమువారిచే నడుపబడుచున్న హరిజనబాలుర విద్యార్థి వసతి గృహమునకు రూ 790 లు విరాళములుగా ఇచ్చినారు. హరిజనసేవకసంఘము తరపున ఆయనకు నా వందనములు తెలుపుచున్నాను.

పెక్కల్లిగ్రామములో కలరాజాడ్యము

9-9-40 తేదీ పెక్కల్లిగ్రామం కండజాతి వారిలో సముద్రతీరమునకు చేపలు తెచ్చుటకై వెళ్లి తిరిగి వచ్చుచున్న వారిలో కలరా జాడ్యము సంభవించి ఒక ఆడుమనిషి చనిపోయెను. కడుపరి గ్రామంలో 8-కి కలరాజాడ్యం సంభవించినది. జిల్లా కాంగ్రెసు సంఘం గౌరవ మేనేజరు శ్రీ మల్లిపెద్ది కృష్ణమూర్తిగారు వెంటనే పంచాయతీ బోర్డువారికి హెల్తు డిపార్టుమెంటువారికి రిపోర్టుచేసిరి. వీధిలో కంపు చేపలు లేకుండా చేసినారు. ఇప్పటికి మొత్తం 4 చావులు జరిగెను. ఇంకా వీధులలో ఎక్కువగా జాడ్యం ప్రబలియున్నది. (స్వ. వి.)

వ్యవసాయ కూలీలకు తక్కువ కొలపాత్రలు ఉపయోగించుట

నెల్లూరు, సెప్టెంబరు 13:—గత సంవత్సరములందు నెల్లూరు కోవూరు తాలూకాలలోని కొన్ని గ్రామములందు వ్యవసాయ కూలీలకు సక్రమమైన కొలపాత్రలతో కూలీలు యిచ్చుట లేదని సమ్మెలు జరిగినవనియు, అసెంబ్లీలరాజీలో జిల్లాకలెక్టరుగారికి రైతులు తక్కువ కొలపాత్రలు వుపయోగించుమని అగ్రిమెంట్లు వ్రాసియిచ్చినియు ప్రస్తుతము అట్టి ప్రమాణ పూర్వకమైన అగ్రిమెంటులు నిరోధించి తక్కువ కొలపాత్రలే వుపయోగించుచున్నారనియు ఇదేవిధమున జిల్లా అంతట వ్యవసాయ కూలీలకు తక్కువ కొలపాత్రలతోనే గింజలు యిచ్చుచున్నారనియు, ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘాధ్యక్షులు వెన్నెలకంటి రాఘవయ్యగారును జిల్లా షెడ్యూల్ క్లాస్ సలహా సంఘమెంబరు బొమ్మశేషుడ్డిగారును తెలుపుచున్నారు. (స్వ. వి.)

సంపాదకీయ లేఖలు

బెజవాడ-జగ్గయ్యపేట రైల్వేమెయిలు సర్వీసు బస్సు

ఆంధ్రపత్రికా సంపాదకులకు

అయ్యా!

గడచిన మూడు సంవత్సరములనుంచి; కంకచర్ల, జుజ్జూరు, పెండ్యాల, నందిగామ, కొణకంచి, మక్కపేట, జగ్గయ్యపేట యింకా యితరప్రాంచి పోస్టులకు టపాల్సు బెజవాడనుంచి బస్సులో తీసికొనిరాబడుచున్నవి. ఒక్క బస్సుగల యజమానికే పెండరు యివ్వడంవల్ల చాలా యిబ్బందులు కలుగుచున్నవి. దురదృష్టవశమున ఆబస్సు దారిలో చెడిపోయినప్పుడెల్ల అటపాల్లు చాలా ఆలస్యముగా గమ్యస్థానములు జేరుచున్నవి. వెనుకవచ్చు బస్సులవారికి యీ బస్సుకు పోటీయుండుటవల్ల ఆ బస్సులవారు యీబస్సు టపాలాసంచులను తీసికొనిరావలసిన అవసరములేదు. మరల ఆబస్సు యజమానికి కబురుజెల్లి అప్పుడు చిన్నకారునో లేక అద్దెకారునో మాట్లాడి పంపడం అందువల్ల టపా చాలా గంటలు ఆలస్యంగా జేరడం సంభవిస్తూ యుంటుంది. ఈవిషయమును ఆలోచించి తదితర ప్రజలయుపయోగవిషయములు కూడా విచారించి పోస్టల్ సూపరింటెండెంటుగారు అయినా బెజవాడనుంచి జగ్గయ్యపేటకు పోవు కనీసము రెండుబస్సులు అయినా గల యజమానికి పెండరు యిచ్చుట వారి విధ్యుక్త ధర్మము. పకాలములో పోస్టల్ బస్సువచ్చుచుండుటవల్ల ప్రజలు టపాచూచుకొని జవాబులు వ్రాసి తిరుటపాలో పంపుకొనుటకు అవకాశములుండును.

ప్రజాసేవకుడు.

* * *

ఆంధ్రపత్రికా సంపాదకులకు

అయ్యా!

హైస్కూళ్ళు తెరచి రెండున్నరమాసము లైనవి. ఒకటిన్నరమాసములక్రితము కృష్ణాజిల్లా బోర్డువారిచే నిర్ణయించబడిన వాచక పుస్తకముల కమిటీవారు అన్నితరగతులకున్నూ యీ సంవత్సరము పుస్తకములు మార్చిరి. యీ సంవత్సరం అసలే ప్రజలను ఆర్థిక దుస్థితి పీడించుచుండ శ్రీ బోర్డువారు అన్ని తరగతులలోను పుస్తకములన్నియు మార్చిరి. ఖరీదులెక్కువైనను తప్పక విద్యార్థులు తమ తల్లిదండ్రులను పీడించి పుస్తకములను కొనిరి. అప్పటినుండియు యీ పుస్తకములలోని పాఠములను కూడా చెప్పుచుండిరి. యీ విపరీత మార్పునకే విద్యార్థులు, తల్లితండ్రులు, విద్యాధికులు కాంగ్రెసుబోర్డువారి చర్యలను నిరసించుచుండ యీనెల 1 వ తేదిన్ బోర్డువారు మరొక సర్కుళ్ళలను జారీచేసిరి. 5 వ ఫారమునకు యీ సంవత్సరము మొదట్లో తాము నిర్ణయించికొనినిచ్చిన పుస్తకములు పనికిరావనియు, వాటి స్థానే నిరుడు యేపుస్తకము లమలుపరచుండెనో యవియే యీ సంవత్సరముకూడా నమలు పరచుండవలెనని యీ సర్కుళ్ళలరుగు లో తెలియపర్చిరి. అందువల్ల యీ సంవత్సరపు 5 వ ఫారము విద్యార్థులు రెండుపర్యాయములు పుస్తకములను కొనవలసివచ్చినది. అందువల్ల విద్యార్థులెంతో నష్టపడుచుండిరి.

బోర్డువారి యీ మూడవ సర్కుళ్ళలరును రద్దు చేసినట్లు జిల్లా ప్రజలన్నూ విద్యార్థులన్నూ గట్టిగా కృషిసల్పాలి. యీ నూతన సర్కుళ్ళలరు రద్దగుటకు కీలులేనిచో శ్రీ జిల్లాబోర్డువారు విద్యార్థులకు యీ నష్టపరిహారమిచ్చు నట్లయిన కృషిసల్పాలి. జి. డి. ప్రసాదరావు.

* * *

అనులాపురం గ్రామస్థుల దుస్థితి

ఆంధ్రపత్రికా సంపాదకులకు.

అయ్యా!

తూర్పుగోదావరిజిల్లా బోర్డువారు మా గ్రామ పంచాయితీబోర్డు యేరియాలో వున్న అమలాపురం మార్కెటు పాటపాడినది లగాయతు పాటదారులు అమలాపురం పంచాయితీబోర్డు యేరియా కంతకు ప్రభువులై, గ్రామములోనికి పెక్కు గ్రామములనుండి కావిళ్లతోను, సైకిళ్ళపలతోను, తెచ్చి అమ్ముచున్న కూరకాయలు, పచ్చగడ్డి, యెండుగడ్డి, కొబ్బరి డొక్క మున్నగు ప్రతిదినము అవసరవస్తువులకు అన్ని ప్రదేశములలోను పన్నువసూలు ప్రారంభించిరి. ఈ విరుద్ధచర్యకు అమ్మకపుదారులలో అసంతృప్తి ప్రబలి యీ అన్యాయము నరికట్టగోరి జిల్లాబోర్డు ప్రసిడెంటుగారికి అర్జీలిచ్చుకొనుటే గాక స్వయముగావెళ్లి చెప్పుకొనిరి. దానిమీద జిల్లాప్రసిడెంటుగారు గ్రామము వెంటతిరిగి అమ్ముకొనువారికి పన్ను ఇక్కడ లేదని వుత్తర్వులిచ్చినారు. ఆ వుత్తర్వులు పాటింపక మార్కెటు పాటదార్లు వారిసిబ్బందితో యథాప్రకారం వసూలుచేసుకొనుచున్నారు. ఈ దుర్భరస్థితి సహింపలేక కాంగ్రెసువారు యీ గ్రామంలో అమ్మకమే మానివారు. నిన్నటినుండి గ్రామములోనికి ఒక్క అమ్మకపుదారుకూడా వచ్చుచుండుట లేదు. కొమరగిరి పట్నంనుండి వచ్చే వంటచెఱకు నెల రోజులనుండి ఆపివేయబడినది. ఈ దుస్థితికి గ్రామము అశేషము అలజడి చెందిపోవుచున్నది. బజారువరకువచ్చి సడకు తెచ్చుకొనలేని అనాథుల స్థితి మఱి దుర్భరముగా నున్నది.

మా జిల్లాబోర్డు ప్రసిడెంటుగారు యీ అన్యాయపు పన్నుల మాన్పించుటో లేక మార్కెటు పాట రద్దుపరచి తగు మనుష్యుల కిచ్చుటో జరిగింపకున్న గ్రామప్రజలందరూ కష్టపడవలసి వచ్చును. గాన విశేషపరిశీలనమైనది. ఆలస్యము చేసిన ప్రతిదినము ప్రజాకష్టములకు తోడ్పడుచునే యుండును. 20 జేల జనాభాకు సంబంధించిన యీ విషయము వెంటనే పరిష్కారార్హము.

11—9—40) ఇట్లు విన్నవించు.
అమలాపురం.) బాధితప్రజలు,

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము

ఆంధ్రపత్రికా సంపాదకులకు

అయ్యా,

తాము ఆగస్టు 27 వ తేదీని మా. 26 వ వార్షిక నివేదికను గురించి వ్రాసినవ్యాఖ్య చూచితిమి. అందుకు మీకు నమస్కృతులు. ప్రచారము అన్ని మండలములలో జరుగలేదనుట నిజమే. కేవలము వైజ్ఞానిక సంబంధియై పేరుప్రతిష్ఠలు సంపాదించుటకు త్వరగా పనికిరాని ఈ యుద్యమము నెడల తీవ్రాభిమానము కాంగ్రెసు మంత్రివర్గమునకుగూడ కలుగదయ్యెను. వయోజనవిద్య నిర్మాణ కార్యక్రమములో చేర్చదగునను- ప్రముఖముగా చేర్చదగునను- మాబోటివారి మొర్ర నేటికి గాంధీజీ మనసునకెక్కి వారు ఈదానిని తమ పదిమూడు బాబాకులలో నొకటిగా చేర్చినారు. ఇక ప్రజోత్సాహము దీనివిషయమయి మెండగునని యీ, కాంగ్రెసు కమిటీలవారు మా యుద్యమానికి చేయూత యొసగుదురనియు మేము సర్వాంధ్రావనికి సేవచేయుగల మనియు తమబోటి పత్రికారత్నముల ఆశీస్సు కల్గినపిదప మాయుద్యమును ఇతోధికముగా అభివృద్ధి కాగలదనియు నమ్ముచున్నాము.

తమపత్రికలో తాము సూచించిన మరికొన్ని సందర్భాలు అందరకు తెలియుటకుగాను ఈ క్రింది వివరములు పొందుపరచుచున్నాము. ఆంధ్రదేశములోని అన్ని ప్రయత్నాలను ఈ వయోజన విద్యావ్యాప్తి విషయమునందు కేంద్రీకరింప జేయుటకుగాను మా సంఘమునకు శాఖా సంఘము లేర్పడడానికిని గ్రంథాలయములు, పఠనమందిరములు, గ్రామ పంచాయతీబోర్డులు, సహకార సంఘములు, మునిసిపాలిటీలు, జిల్లా బోర్డులు, ఇత్యాదులు సభ్యులుగా చేరుటకును అవకాశము లేర్పరచినాము. సర్కారువారి ఉత్తరువులును స్థానికసంస్థల విషయమున సంపాదించినాము. కొంద రిదివరకే సభ్యులుగా చేరినారు. మా రిపోర్టులో ఈ విషయములు నమూదైనవి. అఖిలభారత ప్రయత్నము నీవిషయముగ ప్రోత్సహించినది మాసంఘమే. కాని ఆర్థిక దౌర్బల్యముచేత మేమా యుద్యమ ప్రచారమునకు పూనుకొనుటకు వీలుకాలేదు.

"కేంద్ర సంస్థ యొక్క విధానములో పనిచేయవలెనని తాము సూచించితిరి. అందుకు కృతజ్ఞులము. తమకునచ్చిన విధానము తాము సూచించియుండిన సంతసించియుందుము. మేము పెట్టుకొనిన విధానమున ప్రథమాంగము కేంద్రసంస్థను బలపరచుట. అందులకని బెజవాడ దగ్గరి పటమట లంక ప్రాంతములో స్థలముకొని నివాసమేర్పరచుటకు ప్రయత్నించుచున్నాము. సాధ్యమైనంత త్వరలో ఆంధ్ర కేంద్ర గ్రంథాలయమును ఆప్రాంతమున నెలకొల్పు నుద్దేశమున నున్నాము.

ద్వితీయాంగముగ వయోజనవిద్యకుదగిన మార్గములవేయుట గ్రంథసామగ్రి సృష్టించుటయను బ్రయత్నములనున్నాము. ఆవిషయముగూడ మారిపోర్టులో సూచితమయినది. కాని ఈపని కిని ధనమే సాధనము. కాబట్టి దానిని లోకలు బోర్డులు గవర్నమెంటులచే జేయించుటకును ఇకిరత్ర సాధించుటకును పాటుపడుచున్నాము. తాము వ్రాసినరీతిని గ్రంథాలయములకయి గ్రంథములు కొనుటకును, వయోజన విద్యకయి ప్రయత్నములు చేయుటకును పంచాయతులకు స్వాతంత్ర్యముండడము అవశ్యకము. ఆస్వాతంత్ర్యమును సంపాదించిపెట్టుటకు మాశక్తివంచన లేక పరిశ్రమ చేయుచున్నాము. ముఖ్యముగా పఠనాలయము, వయోజనవిద్యకేంద్రము లేని పంచాయతి పంచాయతికాదు. కాని ఏదోయొక పంచాయతి యొకపత్రికను తెప్పించుకొందమన్నను తిగిన స్వాతంత్ర్యములేనిస్థితి యింకను మారలేదు. మీబోటి సుముఖుల యాందోళనచే ఈకార్యము సాధితము కాగలదని యెదురుచూచుచున్నాము.

తృతీయాంగముగా ఏదో యొక స్వరూపమున గ్రంథాలయ పత్రిక నడుపుట కేర్పరచి తద్వారా సర్వ విధములయిన గ్రంథాలయ కార్యములను ప్రోత్సహించుచున్నాము. తామే వ్రాసిన రీతిని గో కార్యక్రమము మాకేవలము గుంటూరు, కృష్ణ, ఉభయగోదావరి విశాఖపట్టణము జిల్లాలలో సాగియున్నదిగాన అంతమట్టుకు సేవావకాశము దొరకినందులకు సంతసించుచు తమ సూచన మేరకు ఇతర ప్రాంతాలలో దీక్షగా పనిచేయబ్రయత్నింతుమని తెలియజేయుచు పర్యాంధ్రవని వారును అందుకు తగిన తోడ్పాటు కలిగింతు గాకయనియు కోరుచున్నాము. కడప, కర్నూలు బల్లారి, అనంతపురము, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో వయోజన విద్యాభిమానులు చాలమంది కలరు. అచ్చట ఇట్టిపని జరుగవలెనని కోరు తమబోటి మిత్రులును కలరు. వీరెల్లరును వయోజన విద్య గ్రంథాలయోద్యమ ప్రచారమునకయి ఎవరెవ రేయే సహాయము చేయదలచునదియు మాకు వ్రాయుదురేని మేము కృతజ్ఞులమై యుందుము. నిర్మాణ కార్యక్రమమునందిది భాగముకూడ నైనది. గాబట్టి ప్రత్యేకముగా శ్రద్ధ బుచ్చుకోవలసినదని జిల్లాబోర్డువారిని జిల్లా కాంగ్రెసు సంఘాలవారి మునిసిపాలిటీలవారిని ప్రార్థించుచున్నాము. జిల్లాబోర్డులు చేయగలపనిని గురించి మా యధ్యక్షులు మంత్రిగారికి పంపిన ప్రణాళిక భాగమును జిల్లాబోర్డులకు పంపుచున్నాము. వారు ఉచిత రీతిని ఆలోచింపుదురుగాక.

మా సంఘము పెట్టుకొనిన కార్యక్రమమును రిపోర్టులో కలదు. మా శక్తికి అందు నట్టి విధానము ననుసరించి పనిచేయుచున్నాము. మిత్రులు క్రొత్తమార్గాలు సూచింతురేని నమ్రతతో నాలోచింపగలము. విధేయులు

గౌ. హరిసర్వోత్తమరావు,
పా. నాగభూషణం,
కార్యదర్శి, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము.

నంద్యాల పురపాలకసంఘ వ్యవహారములు

పౌరసభలో ఉపన్యాసములు

(స్వకీయవిలేఖరి)

సెప్టెంబరు 13:— కాంగ్రెసుపక్షమున పురపాలకసంఘసభ్యులుగా ఎన్నుకొనబడియు, కాంగ్రెసుపక్షమునకు జెందిన చేర్మెన్ గారగు శ్రీయుత దేశాయి కుప్పారావుగారిపై ప్రతిపక్షీయులు ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానమును కాంగ్రెసువారి వుత్తర్వుల ధిక్కరించి బలపర్చి, ఓటుజేసినట్టి శ్రీయుతులు రాజా పెద్దనుబ్రాయుడు శ్రేష్ఠి, పేడం సరుమూర్తిశ్రేష్ఠి మొదలగు సభ్యుల చర్యలఖండించుటకు పట్టణ కాంగ్రెసుసంఘ యాజమాన్యమున నిన్నటి సాయంత్ర మొక బహిరంగసభ పీపుల్సు ఆఫీసు యేషన్ ఆవరణమందు జరుపబడెను. జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత కందుల ఓబులరెడ్డిగారు అధ్యక్షతవహించిరి.

పురపాలకసంఘ వ్యవహారములనుగూర్చియు, కాంగ్రెసుపక్షమున ఎన్నుకొనబడి బహిరంగ ప్రమాణముల నొవర్చియు స్వార్థపరత్వముతోను, అధికారవాంఛతోను కొందరు సభ్యులు యెట్లు కాంగ్రెసును ధిక్కరించగల్గినదియు, తద్వారా కాంగ్రెసునకు ద్రోహమొనర్చుటయేగాక దేశద్రోహమునకును బూనినదియు వివరించి వారి చర్యల ఖండించుచు అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ్యులగు శ్రీయుత్ నిడర్తి వెంకటసుబ్బయ్యగారును, శ్రీయుతులు కోడినరసింహం, కాదరబాద్ నరసింగరావు గాగ్లపన్యసించిరి. శ్రీ పాణ్యం రామచంద్రయ్యగారు మాట్లాడుచు సభ్యుల స్వార్థాభిలాషలకు లొంగక, న్యాయ విచారముతో పురపాలకసంఘ వ్యవహారములను నిర్వహించి, విశ్వాసరాహిత్యతీర్మానమును ధైర్యముగా నెదుర్కొన్నందులకు చేర్మెన్ గారగు శ్రీ దేశాయి కుప్పారావుగారిని అభినందించిరి.

అధ్యక్షులవారు రుపన్యసించిన పిమ్మట, కాంగ్రెసుపక్షమునకు విద్రోహమొనర్చిన సభ్యుల చర్యలను తీవ్రముగా ఖండించుచు, యిట్టి విద్రోహచర్యలచే వారు పౌరుల విశ్వాసమును గోలుపోయిరనియు, అందుచే తమ పదవులపై వెంటనే రాజీనామా లర్పింపవలసినదిగా హెచ్చరించుచును, పురప్రజలు వారి చర్యలను హృదయమునందుంచుకొని అట్టి "స్వార్థపరులు" యికముందెట్టి ప్రజాసంస్థలందును పదవులబడయకుండా అరికట్టి వారికి గుణపాఠమును నేర్పవలసినదనియు కోరుచు ఒక దీర్ఘతీర్మానము సభవారిచే ఆమోదించబడెను. సభికులందు ఒకరు ఆ తీర్మానమునకు కొంతమేర వ్యతిరేకతను దెలియపర్చిరి.

వెనుగొండఫిర్కా రైతుమహాసభ

శ్రీ దండునారాయణరాజుగారి అధ్యక్షత

ఏలేటిపాడు, సెప్టెంబరు 11:— ది 9-9-40 వ సం॥ రం తేదీ మధ్యాహ్నం 12-30 గంటలకు వెనుగొండ ఫిర్కా రైతుమహాసభ జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ దండునారాయణరాజు, యం. యల్. ఏ. గారి అధ్యక్షతను సమావేశమైనది.

డా॥ యంకటూరి పేరయ్యగారు సభ్యులకు స్వాగతమొసంగిరి. పశ్చిమగోదారి రైతుసంఘాధ్యక్షులగు శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసరాజుగారు సభను ప్రారంభించిరి.

తరువాత అధ్యక్షులు ప్రసంగించుచు గాంధీగారిమహిమను, కాంగ్రెసు బౌన్నత్యమును తెలియచెప్పుచు, కాంగ్రెసు మంత్రిత్వము ఎందుకు వదలవలసివచ్చినది చెప్పి బ్రిటిషు గవర్నమెంటు పాశ్చాత్యదేశాలలో స్వతంత్రరాజ్యాల స్వతంత్రమును నిలబెట్టుటకే యుద్ధము చేయుచున్నామని ప్రకటించిరనియూ, హిందూదేశము కాంగ్రెసుకూడి యీయుద్ధంలో సహాయంచేయవలసినదిగా కోరుచున్నది. దేశమునకు స్వరాజ్యము యిచ్చినగాని, కాంగ్రెసు సహాయము చేయజాలదని వర్కింగుకమిటీవారు చెప్పిరనియా, రైతులంతా కాంగ్రెసు యివ్వబోయే పిలుపుకు సిద్ధపడమని హెచ్చరించిరి.

అనంతరము కొవ్వలి గోపాలరావుగారు మాట్లాడుచు అహింసాసిద్ధాంతమును వివరించిరి.

ఆఖరున యాళ్లబండి రంగనాయకులుగారు, రైతులు, కూలీలు ఐకమత్యముగా వుండమనినీ, రైతులు కూలీలు సంఘాలుగాఏర్పడి కష్టాలు నివారించుకోవలసినదిగా చెప్పిరి.

తరువాత అధ్యక్షులచే వుపపాదింపబడి తీర్మానములు గావింపబడెను.

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, క్యాంబాబుగార్ల ఆకొలమరణములకు చింతిల్లుచూ వారికుటుంబములకు సానుభూతి తెలుపుచు తీర్మానించిరి.

మంచిసా కాల్వలను ఖండించుచున్నాము. డిఫెన్సుఆఫ్ యిండియాఆక్టుక్రింద కాంగ్రెసువారిని అరెస్టుచేసినందుకు ప్రభుత్వచర్యను ఖండించుచును, ఆగష్టు 8 వ తేదీనిచేసిన వైస్రాయి ప్రకటనను యీసభవారు ఖండించుచూ కాంగ్రెసు వర్కింగుకమిటీ వారితీర్మానమును బలపర్చుచును స్వచ్ఛందవైనికులపై నిషేధమును ఖండించుచును, డిటెన్యూల అలవెన్సులు రద్దుపరచినందుకు, గవర్నమెంటువారివర్యను ఖండించుచును, యీమధ్య గోదావరివరదలవల్ల పరిసరగ్రామములలో రైతులకు ఏర్పడ్డనష్టములకు సానుభూతిచూపుచూ, దాతలు పైదీనులకువుచిత రీతిని సహాయము చేయవలసిందిగా కోరుచును తీర్మానించిరి. (ఒ. వి.)

కర్నూలు మహిళా సమాజమువారి తృతీయవార్షికోత్సవము 13-9-40 నాడు జరుపబడిన సందర్భమున తీయబడిన ఛాయాపటము. సమాజము యొక్క అధ్యక్షురాలగు హుమయూను సతీమణి మధ్య నున్నారు.

ఆంధ్రవిజ్ఞానపరిషత్తు

శ్రీ విక్రమ హాలు నిర్మాణము

రాజమహేంద్రవరపౌరులసభ

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 12:— నిన్న సాయంకాలము కమర్షల్ మ్యూజియములో శ్రీ వ్యాపతి సుబ్బారావుపంతులుగారి అధ్యక్షతన క్రింద రాజమహేంద్రవర పౌరులసభ జరిగెను.

కమర్షల్ మ్యూజియముపై జయపురం మహారాజాగారగు శ్రీ విక్రమదేవవర్మగారి పేరట శ్రీ విక్రమహాలును కట్టుటకు సభవారు తీర్మానించిరి.

ఆంధ్రవిజ్ఞాన పరిషత్తును రాజమహేంద్రవరములో జరుపుటకు సభవారు తీర్మానించిరి.

శ్రీ జయపురము మహారాజావారు మొదలగువారిచే తయారుచేయబడి పంతకము చేయబడిన చిత్తువిజ్ఞప్తిని సభవారు అంగీకరించుచు, పరిషత్తులో సభ్యులుగా జేరమని ఆంధ్రమహాజనులను కోరుచు సభవారు తీర్మానించిరి. ఆంధ్రవిజ్ఞాన పరిషత్తును రాజమహేంద్రవరములో జయప్రదముగా జరుపుటకు అనేక ఉపసంఘములను సభవారు ఏర్పాటుజేసిరి.

శ్రీవిక్రమహాలు నిర్మాణమునకు డా॥ చిట్టూరి సత్తిరాజుగారు 250 రూపాయలును శ్రీ దోనేపూడి వెంకట్రామయ్యగారు 300 రూపాయలును శ్రీ వెలగపూడి రాజయ్యచౌదరిగారు 200 రూపాయలును బారిష్టరు కంఠమణి వేంకటనారాయణగారును, వారిమిత్రులును 250 రూపాయలును యిచ్చుటకు వాగ్దానమునుచేసిరి.

(స్వ. వి.)

అఖిల భారత చరఖాసంఘము ఆంధ్రశాఖ, బందరు

వ్యాసరచనకు బహుమానము

బందరు, సెప్టెంబరు 14:— "రాటము సత్యమునకు, అహింసకు చిహ్నము" అనువిషయమునుగూర్చిన వ్యాసము మాకు 1940 ఆగస్టు 31 వ తేదీలోపుగా చేరవలెనని లోగడ 16-5-40 తేదీని పత్రికలలో ప్రకటించియుంటిమి. ఇప్పుడు 1940 సెప్టెంబరు 30 వ తేదీవరకు వ్యవధి యివ్వబడినది. కావున ఆతేదీకి గాని ఆతేదీలోపుగా గాని మాకు వ్యాసములన్నియు చేరవలెను. వ్యాసములు వ్రాయువారి మార్పును గమనించవలెను.

16-5-40 తేదీ ప్రకటనలో గమనించవలసిన ముఖ్యవిషయములు

"రాటము సత్యమునకు, అహింసకు చిహ్నమని మహాత్మాగాంధిగారు చెప్పుచుండిన సుప్రసిద్ధ వాక్యమునకు వివరణముగా సులభశైలిలో వ్యావహారిక తెలుగుభాషలో వ్రాయబడు ఉత్తమ వ్యాసమునకు 50/-లు బహుమానమిచ్చుటకు మామిత్రు లొకరు ఏర్పాటు చేసినారు.

వ్యాసము ఈవాక్యార్థమును సంపూర్ణముగ వివరించునదిగా నుండవలెను. మహాత్ముని యీ విశ్రుత వాక్యమును పురస్కరించుకొని భారత భారతదేశములో జాతీయోద్యమ మెట్లు నిర్వహింపబడుచున్నదో, నైతిక, ఆర్థిక రాజకీయోద్యమములు భారతజాతీయతా పునర్నిర్మాణమునకు సమానముగ నెట్లు దోడ్పడుచున్నవో వ్యాసములో విశదీకరించవలెను.

వ్యాసము పండితపామరు లందరికి సుబోధకముగను ప్రయోజన కరముగను నుండవలెను. కావున వ్యాసముయొక్క గుణాధిక్యమును నిర్ణయించుటలో స్వల్ప నాశక్తియు రచనా సమగ్రతయు, వీనితోపాటు మృదుశైలియు విషయ విశదీకరణసామర్థ్యమును పరిగణింపబడును.

అ. భా. చ. సంఘ ఆంధ్రశాఖవారు వ్యాసమును రాయన్న గాంధీ జన్మదినోత్సవ జ్ఞాపకార్థము ప్రకటింతురు. అది అప్పటినుండియు వారిసొత్తుగా నుండగలదు."

వ్యాసములు వ్రాయువారి విషయములను గూడ గమనించవలెను. వ్యాసమునకు మూడు ప్రతులు వ్రాసిపంపవలెను.

గౌరవకార్యదర్శి,
అ. భా. చ. సంఘము, ఆంధ్రశాఖ.

కర్నూలు, సెప్టెంబరు 11:— కర్నూలు మహిళాసమాజమువారి తృతీయవార్షికోత్సవము సోమవారంనాడు సాయంత్రం సమాజమందిరములో బహువైభవముగా జరుపబడెను.

సంఘ కార్యదర్శియగు లక్ష్మీదేవమ్మగారు సమాజముయొక్క వార్షికనివేదికను తెలుగులో చదివినపిమ్మట, డా॥ జానుగారిసతి ఇంగ్లీషు నివేదికను ఇంగ్లీషులో చదివిరి. కొద్దిమంది సభ్యురాండ్రు తమయొక్క సంగీతనిపుణతను వచ్చినవారికి వినిపించినపిదప రాబోవుసంవత్సరమునకు యెన్నికలజరిగి యీక్రిందివారు పోటీలేకుండ యెన్నుకొనబడిరి.

అధ్యక్షురాలు:— హుమయూనుగారి సతి (జిల్లాకలెక్టరుగారిభార్య)

సహాయఅధ్యక్షురాండ్రు:— 1. టి. ఆర్. రామచంద్రగారిస్త్రీగారిసతి, 2. గణపతిఅయ్యరు సతి.

కార్యదర్శిని:— లక్ష్మీదేవమ్మగారు

సహాయకార్యదర్శిని:— డా॥ డి. యస్. జానుసతి

కార్యనిర్వాహకురాండ్రు:— భా సక్కరావుసతి, సుశీలమ్మ, యం. రామమూర్తిసతి, కే. ఆర్. కే. మూర్తిసతి, సదాశివయ్యసతి, బాలిరెడ్డిసతి, అశ్వత్థమ్మగార్లు. (స్వ. వి.)

జాండ్రపేట పంచాయతీ బోర్డు

చీరాల, సెప్టెంబరు 10:— జాండ్రపేట పంచాయతీ బోర్డు (సమీపములోయున్న బోర్డు) పరిపాలన అపభ్రష్టముగా యున్నదనియు సక్రమ పరిపాలనకై బోర్డును రద్దుచేసి సదరు పరిపాలన ఒక సంవత్సర కాలము ఒక స్పెషల్ ఆఫీసరు అధీనములో ఏల ఉంచగూడదో తెలుపుచూ ఒక సెలలోపల సంజాయిషీ యిమ్మని కోరుచూ మద్రాసు లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరుగారు జాండ్రపేట పంచాయతీ బోర్డువారికి ఇటీవల ఒక రద్దునోటీసును పంపిరి. దానిపై బోర్డుయొక్క ప్రత్యేక సమావేశము నిన్న సాయంకాలము బోర్డు ఆఫీసులో బోర్డు ప్రెసిడెంటుగారి అధ్యక్షతక్రింద జరిగినది. అధ్యక్షుని లోపములకు బోర్డును రద్దుచేయుట, యుచితముగాదు. గాన బోర్డును యుంచి అధ్యక్షుని తొలగించి తిరిగి నూతన అధ్యక్షుని ఎన్నుకొనుటకు బోర్డుకు అవకాశము యిప్పించవలసినది. దానివలన బోర్డు పరిపాలన మున్ముందు తృప్తికరముగాను సక్రమముగాను యుండగలదు." అని జబాబు చెప్పిరి. పై జబాబులు మినిట్ పుస్తకములో రికార్డు చేయబడెను. ఆ జబాబులకు అనుకూలముగా 9 సరును, వ్యతిరేకముగ ఒకరును, తటస్థముగ ఒకరును ఓటు చేసిరి. పై జబాబులకు అధ్యక్షుడు తన అసమ్మతిని రికార్డుచేసెను.

పాముల నరసయ్యగారు

చికిత్సకోరేవారికి హెచ్చరిక

ఈ మధ్య నేను ఒక మంత్రముసందర్భమున మంత్రవేత్తలని ఆంధ్రదేశమంతటా ప్రసిద్ధిచెందిన పోలిశెట్టిపాలెము శ్రీ పాముల నరసయ్యగారిని సందర్శించాను. వారు దిసవ విషయాల ప్రజోపయోగార్థం పత్రికలలో ప్రకటించమని నన్ను కోరినారు. అందుచే మనవి చేసుకొంటున్నాను. మొదటి విషయమేమనగా లైనులో చాలమంది నరసయ్యగారి శిష్యులమని చెప్పుకుంటున్నారట. వారికెవ్వరు శిష్యులులేరని ఆయన తెల్పుతున్నారు. తరువాత, నరసయ్యగారికి మంత్రసంబంధమైన టెలిగ్రాము లేవరయిన ఇవ్వదలచినచో అట్టిని పుచితంగా ఇవ్వబడేలాసన రైల్వేవారు దయతో నేర్పాట్లు చేసియున్నారు. ఈ ఏర్పాటును నిరుపేదలు చాలామంది ఉపయోగించుకొనుచునే వున్నారు కాని అట్టి టెలిగ్రాములు వారికి సరిగా చేరుటలేదనియు, వేరే ఎవ్వరో మధ్యనే వాటికి సమాధానము లిచ్చుచున్నారనియు అందు మూలంగా నందరికిఫలితముకన్పించుట లేదనియుకూడా శ్రీనరసయ్యగారు తెల్పుచున్నారు. నిజముగా టెలిగ్రాము వారికే చేరి మంత్రము ఫలవంతము కావాలంటేడబ్బు చెల్లించి టెలిగ్రాము చేయవలసినదని వారు హెచ్చరించియున్నారు.

ఈ టెలిగ్రాము పదుపాయము దుర్వినియోగపరుచుచుండుటచే దాని విషయమై రైల్వే అధికారులుకూడా ఆలోచించుట ఉచితమని నారు తెల్పిరి. ప్రజలీవిషయములను సరిగాగమనించెదరు గాక అని నాప్రార్థన.

ఒక విశ్వాసి

మద్రాసు కార్పొరేషను

1941-42 సంవత్సరమునకు కావలసిన ఋణములు

కమిషనరుగారినోటు-నభవారితీర్మానం

చెన్నపురి, సెప్టెంబరు 14:— మేయరు ఎస్. సత్యమూర్తిగారి అధ్యక్షతనున్న నిన్నసాయంత్రము కార్పొరేషను సామాన్య సమావేశము జరిగెను.

కార్పొరేషను సభ్యులుగ మూడుసార్లు పనిచేసిన శ్రీ. సి. మునుస్వామినాయుడుగారి మరణమునకు సభవారు సానుభూతి తెలుపుచూ వారిగౌరవార్థము 5 నిమిషములు సభను నిలుపుదలచేసిరి.

ఎ. వి. రామన్‌గారు ప్రభుత్వ ప్రమాణమును గైకొనిరి.

శ్రీ. కె. వెంకటస్వామి నాయుడుగారు 1941-42 సం॥కు కమిషనరుగారు తెలిపిన ఋణావసరముల మంజూరుచేయవలెననుచు, ఈ సంవత్సరమునకు మా రెట్లు మున్సిపలువారి స్వాధీనమొనర్చుటకు 2½ లక్షలు అదనపు ఋణం నివ్వవలెనని ప్రతిపాదించిరి.

కమిషనరు ఒ. పుల్లారెడ్డిగారు ఒక నోటులో ఆరోగ్యవిద్యాశాఖలక్రింద రూ 15.44 లక్షలు స్థానికపరిపాలనక్రింద రూ 1 లక్ష ఋణమువసరమనియు, 1941-42 సం॥లో సెప్టెంబరు 15 వ తేదీలోపున గావలెననియు సమర్పించిరి. ఇంకను నగరములోని వివిధ అవసరముల వివరించుచూ వాటికి ఋణము గావలెనని నోటు తెలుపుచున్నది. మిగిలియున్న ఋణములు పూండీ స్కీములవంటి అత్యవసర స్కీముల అవసరార్థము ప్రభుత్వము రహస్యముగ సూచించినటుల తెలుపబడెను.

సి. వాసుదేవ్‌గారు తీర్మానము నీ సందర్భమున నెడిర్చిరి.

ఎస్. రాజగోపాలన్‌గారు ఇన్ని లక్షల ఋణ మవసరమైయున్నపుడు హడావిడిగ తీర్మానముచేయుట అయుక్తమనిరి.

మేయరుగారు ఈ సంవత్సరము కమిషనరుగారి ముంచితనము వలన సభ్యులందరికిని ఈ విషయము తెచ్చిరనియు, వెనుకటివలె అయిన ప్రభుత్వమునకే వారు నేరుగ ముందు వ్రాసియుండెడివారనిరి.

ఎస్. గోపాలమీనన్, ఎం. దామోదరం నాయుడుగారలు, ఇప్పుడు ఇంత అవసరమని రొఖ్ఖించిన, తరువాత ఇంకను ధనము అవసరమైన చేయవలసినదేమియనిరి.

ఎస్. జేసుదాసన్‌గారి హంశము వాయిదా వేయవలెనని తెచ్చిన సవరణ వీగిపోయెను.

బి. జగన్నాథదాసుగారు ఇది బజ్జటువంటిదే గాన ఇంత తొందరగా ముగించరాదనిరి.

థియోబాల్డుగారు తీర్మానమునకు ప్రతిఘటన కవసరములేదనిరి.

కమిషనరు ఓ. పుల్లారెడ్డిగారు సమాధానము తెలుపుచూ ప్రతిసంవత్సరము విధానము, అంచనాలేకయే ఋణములు అడుగుటయు, పనిగాకపోవుటయు, డబ్బు మిగిలిపోవుటయు జరుగుచున్నదనియు, ఈ సంవత్సరము ముందు ఇవన్ని సిద్ధము చేసి అడుగుచున్నామనియు అందువల్ల సభ్యుల ఆక్షేపణలు అంత సహేతుకముగ లేవనిరి.

వెంకటస్వామినాయుడు గారి తీర్మానము అంగీకరించబడెను.

నగరాభివృద్ధి సంఘనిర్మాణకము తద్విధానముపై కొంత చర్చ జరిగినమీదట 24 తేదీ ఈ హంశము వాయిదా వేయబడెను.

నీటివసతి స్కీము నిధి నుండి రూ 10,000 పూండీ స్కీమునకు మంజూరుచేసిరి. మరి కొన్ని విషయములు చర్చ జరిగినమీదట సభముగిసెను.

శ్రీ సారస్వత నికేతనము

శ్రీ సారస్వత నికేతనముయొక్క ఆలోచన సంఘసభ యీ నెల 29 వ తేదీ ఆదివారము సాయంకాలము గం 5 లకు 'సుబ్రాయమహాలు'నందు జరుగును. సభ్యులెల్ల

ఉపన్యాసధోరణి

విద్యార్థులు గమనించవలసిన విషయములు

రైటో ఆనరబిల్ శాస్త్రిగారి సలహా

చెన్నపురి, సెప్టెంబరు 14:—

రైటో ఆనరబిల్ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి గారి అధ్యక్షతను పి. ఎస్. హైస్కూల్‌లో జరిగిన విద్యార్థుల సభలో ఎ. జె. బాయిడ్ గారు నిన్నసాయంత్రము విద్యార్థులు వుపన్యాస ధోరణిని అలవరచు విధమునగూర్చి వుపన్యసించిరి.

శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు వుపన్యసించుచూ నగరములో మరికొన్ని వున్న త పాఠశాలలు నెలకొల్పిన ఇప్పటి సమ్మర్దము తగ్గునని యూ, ఈపాఠశాలలు సౌమ్యమైన సిద్ధాంతములపై నడుపవలెననియు, వుపాధ్యాయులు, విద్యార్థుల విద్యయెడ తగు శ్రద్ధ గనుపరచుట అవసరమనిరి.

రెవరెండ్ ఎ. జె. బాయిడ్ గారు విద్యార్థి సంఘములు, ఉపన్యాస ధోరణిని అలవాటు చేయుటకు నిలయములవ వలెననియు, విద్యార్థులకు సమగ్రాలోచన, శాంత భావములు, ఇతరులు చెప్పుమాటల విను సహనభావము ముఖ్యముగ అలవరచదగునవియు దెలిపిరి. ఉపన్యాసమునందు తమ అభిప్రాయమును ముక్తసరిగ కొద్ది మాటలలో చెప్పు అభ్యాసము, వుపయోగించదగిన చోట పెద్ద మాటలుపయోగించరాదనియు, ఆలోచించి శ్రద్ధగ మాట్లాడవలెననియు దెలిపిరి.

ఉపన్యాసకులు మాట్లాడిన దానిమీద వ్యక్తుల అభిప్రాయము లెట్లున్నయూ, వారిఎదుట నే ఖండించి మాట్లాడుట మర్యాదగాదనియు, సభాసదుల మనోభావముల గమనించి మాట్లాడదగునని యూ, ఇటువంటి సంఘములవల్ల నెంతయో యుపయోగము గలదనియు చెప్పిరి.

అంత్యాభివందనములతో సభ ముగిసెను.

మద్రాసు హైకోర్టు

క్రైమ్ మార్కు తగాదా

అప్పీలు కొట్టివేయుట

(ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ హార్విల్ గార్ల ఎదుట)

చెన్నపురి, సెప్టెంబరు 13:—

న్యాయమూర్తులు క్రేమమూర్కుకు సంబంధించిన ఒకానొకతగవు అప్పీల సందర్భమున తీర్పు నిచ్చిరి.

కేసు వివరము లిట్లున్నవి:—బెంగుళూరులో ముఖ్యముగ స్వదేశమిల్లు బట్టల వ్యాపారము చేయుచున్న దేవిదాస్ కంపెనీవారు 'చెబీ' బ్రేడు మార్కు నుపయోగించుకొను సర్వహక్కులు తమకేయున్నవనియు, మద్రాసులో బట్టల వ్యాపారస్థులయిన అలతూర్ అబ్బాయిచెట్టి కంపెనీవారు ఆమార్కు నుపయోగించనిత్వరాదని వుత్తర్వు నిర్వవలసినదిగ 1935 జూలైలో దావా తెచ్చిరి ప్రతివాదుల తరపున 1930 సం॥ నుండి ఆమార్కు నుపయోగించుచున్నారనియు, పైగా విదేశబట్టలకుగూడా ఆమార్కు నుపయోగించుచున్నారనియు అది వాదులకు తెలుసుననియు ఇంతకాలమువారు వూరకొని ఇప్పుడు తమకు సంపూర్ణహక్కున్నదనుటకు వీలు లేదనియు వాదింపబడెను.

న్యా॥ జంటిల్‌గారు విచారణానంతరము, ప్రతివాదులు, వాదులు ఆమార్కునుపయోగించుచున్నారని తెలియక, ఇంతకాలము ఆమార్కు నుపయోగించుచున్నారనియు, వాదులు దానికి అలవాటుపడిరను కారణముచే దావాను (ఖర్చులుగాక) కొట్టివేసిరి.

ఆ తీర్పుపై ప్రస్తుత అప్పీలును, దాఖలు చేసిరి. దానిపై ప్రతివాదులు తమ ఖర్చులు ఇప్పించవలెనని కోరిరి. వాదులు, ఈ విషయము ఆలస్యము చేసినంతమాత్రమున తమ హక్కు పోదని వాదించిరి.

న్యాయమూర్తులు విచారణానంతరము ఆలస్యము విషయము ఆయాకేసుల పరిస్థితులబట్టి యుండునియు, ప్రతివాదులు ఈ మార్కు 4½ సం॥ లుగ వుపయోగించుకొనుచూ తమ వ్యాపారమును వ్యాప్తిచెందించి ప్రచారములోనికి తెచ్చి వృద్ధిపొందించుకొనిరనియు, వాదులకీ సంగతి మొదటినుండియు తెలిసియే యున్నదనియు, వీరీ మార్కు వుపయోగించుటకు వారలవడిపోయిరనియు, ఈ దావా తెచ్చుటకు వారికి హక్కు లేదనియు, ప్రతివాదులు వ్యాప్తి చెందించుకున్న వ్యాపారమును తాముపయోగించుకొనుట కట్టి చర్చకు గడంగిరనియు, ప్రతివాదులకు ఖర్చులీవ్వక పోవుట ధర్మము గాదనియు, చెప్పుచూ అప్పీలును ఖర్చులతోగూడా కొట్టివేసిరి. ప్రతివాదులకగు ఖర్చు లిచ్చుకొనవలెనిరి.

నంజుండు గ్రాంటు సి శ్రీనివాసాచారిగారలు అపెలెంట్ల తరపునను వి. రాధాకృష్ణయ్య టి. ఎస్. నాగస్వామి అయ్యరుగార్లు రెస్పాండెంట్ల తరపుననూ వాదించిరి.

ఉత్సవము

చెన్నపురి మిర్చివ్యాపార అసోసియేషన్ వారు యెల్లుండి 16-9-40 నేదీ సోమవారం కాలేడిపేటలో వేంచేసియుండు శ్రీకల్యాణ వరదరాజ పెరుమాళ్లు పవిత్రోత్సవము జరుపుతున్నారు గాన అభిలభోగవతశిఖామణులు విచ్చేయ ప్రార్థించుచున్నారము.

మద్రాసు పాకీవాళ్ళ ఇబ్బందులు

జీతములు ఇచ్చరోజున ఋణదాతల నిర్బంధము

కమిషనరు పుల్లారెడ్డిగారు స్వయముగ చూచుట

చెన్నపురి, సెప్టెంబరు 14:—

మద్రాసు కార్పొరేషను కమిషనరు శ్రీ ఒ. పుల్లారెడ్డిగారు, పాకీవాండ్లకు జీతములిచ్చు రోజున ఋణదాతలు, జీతములో, వారి నెల జీతమునకంతమాత్రము మిగులకుండ అటకాయించి డబ్బు పట్టుకొనిపోవుచున్నారని విని, శ్రీ బి జగన్నాథదాసు, తట్టా వెంకటరాఘవాచార్లు గారలతో జీతములిచ్చుచోటుకుపోయిచూడగా పరాసులు ఇతర కోఆపరేటివ్ క్రెడిట్ బ్యాంకులవుద్యోగస్థులు నిర్బంధించుచుండుట స్వయముగ గమనించిరి. ఈసందర్భమున రిజిస్ట్రారుగారికిని ప్రభుత్వమునకు, తక్కువమొత్తములక్రింద ఆ డబ్బు పుచ్చుకొను ఏర్పాట్లు గావించెదరని తెలియుచున్నది.

కమిషనరుగారి కృషి

సెప్టెంబరు 14:—

ఇటుల తాము వెళ్ళగా వీరినందరిని అచ్చట తాము చూచితిమనియూ, సహకారసంఘమునకు సంబంధించిన కార్పొరేషనుఉద్యోగులే చాలా మొత్తమును ఋణములక్రింద జమకట్టుకొని వారికి కొద్ది మొత్తములనిచ్చుచున్నట్లు గమనించితిమనియు, కోఆపరేటివ్ సొసైటీవారు పాకీవాండ్లకు తగిన జీవిత భత్యము వదలునట్లు తాము చర్య గైకొంటిమనియు వ్రాయుచున్నారు.

ఎం. సి. టి. ఎం. హైస్కూలు వార్షికోత్సవం

చెన్నపురి, సెప్టెంబరు 15:—

సర్ ఎం సిటి. ముత్తయ్యచెట్టియార్ హైస్కూల్ వార్షికోత్సవము సందర్భమున కమిషనరు ఒ పుల్లారెడ్డిగారు అధ్యక్షతవహించి బహుమతుల పంచియిచ్చిరి. ఈస్కూలు అభివృద్ధికి సంతసము తెలుపుచూ, కార్పొరేషను పాఠశాలలకన్న, ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు హెచ్చుగ హాజరగుచున్నట్లు గనిపించుచున్నదనియు, కార్పొరేషను పాఠశాలలకు అంతగ ఎక్కకపోవుటకు కారణమేదియో యుండవలెననియు, అట్లని కార్పొరేషను పాఠశాలలలో జేరుటకు విద్యార్థుల నిరుత్సాహపరచుటలేదని తెలుపుచూ, ధర్మబుద్ధిగలవారు ఇటువంటి పాఠశాలలకు హెచ్చుగ సహాయముచేయవలెననిరి.

అంత్యాభివందనములతో సభ ముగిసెను.

మద్రాసు రేడియో

(17-9-1940)

మదరాసు 1. (వి. యం. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీమతి శారదారాజభూషణం (గాత్రం) 8-0గం. తెలుగులో వార్తలు. 8-10 గం. తమిళవార్తలు. 8-20 గం. గ్రామఫోను రికార్డులు 8-50 గం. ఆంగ్లవార్తలు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారము. మధ్యాహ్నం 1-0 గం. శ్రీమతి శారదారాజభూషణం (గాత్రం) 1-30 గం ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కళాశాలకై ప్రసారము. 2-0 గ్రామఫోను రికార్డులు. 2-30 గం. ముగింపు.

3 వ ప్రసారము. సాయంకాలం: 4-0 గం. బడిపిల్లలకుగాను కార్యక్రమం. (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం వాద్యసంగీతం. 5-10 గం. తెలుగులో వార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ సి. పి. వేదవ్యాసరావు (ఫిడేలు) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ టి. ఆర్. రత్నవేలు మొదల్యారు (ఫిడేలు) 6-30 గం. "తండ్రి కొడుకు" (తమిళనాటిక) 6-45 గం. శ్రీ టి. ఆర్. రత్నవేలు మొదల్యారు (ఫిడేలు) 7-0 గం. వార్తావిశేషములు. 7-10గం. గ్రామఫోను రికార్డులు. 7-20 గం. తెలుగు వార్తలు. 7-25 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ పల్లడం సంజీవరావు (మురళి) 9-0 గం. ఆనీబిసెంటు విగ్రహం - (శ్రీ పోడన్ జోసఫ్ ప్రసంగం. 9-10 గం. గ్రామఫోను రికార్డులు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. తదనంతరం మదరాసు 2 లో వలె. 10-30 గం. ముగింపు

మదరాసు 2: 1-వ ప్రసారము. 41.27 మీ. ఉదయం. 7-30 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లోవలె.

2 వ ప్రసారము. 31.35 మీటర్లు. మధ్యాహ్నం. 1- నుండి 2-30 గం. వరకు మదరాసు 1 లో వలె.

3 వ ప్రసారము. 60.28 మీటర్లు. సాయం. 4-0 గం. నుండి 6-5 గం. మదరాసు 1 లోవలె. 6-5 గం. గ్రామీణుల కార్యక్రమం (తెలుగు) 6-30 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీ సి పి వేదవ్యాసరావు(గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు 10½ గం. ముగింపు.

ఉపాధ్యాయుల విధులు

శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారి ఉపన్యాసము

చెన్నపురి, సెప్టెంబరు 15:—

ఉపాధ్యాయులు, విద్యార్థులలో సరియైన దేశభక్తిని పురికొల్పినవాడే దేశమునందలి కులతత్వభావములు సమూలముగ నాశనము గాగలవు అని శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారు నిన్న సాయంత్రము లంక సత్యంగారి అధ్యక్షతను కార్పొరేషనువారి త్యాగరాయనగర బాలుర పాఠశాలలో ఉపాధ్యాయసంఘ ప్రారంభోత్సవము జరుపుచు నుడివిరి.

ఇంకను ఇట్లు చెప్పిరి:—

ఉపాధ్యాయులు సంఘములు నిర్మించుకొని, ఆసంఘములన్నియు ఒకఫెడరేషనుగ ఏర్పడి, మెడికల్ కాన్సిలరువారు వైద్యవృత్తిని నియమించుచున్నటుల విద్యావిధానమును తమ చేతులలో దిద్దబడునట్లు చూడవలెను. ప్రభుత్వము న కివిమయములంగా అంత హెచ్చుపలుకుబడి యుండరాదు.

సరియైన విద్యావిధానము గవర్నమెంటువరకు నేటి విద్యావిధానమును రద్దుచేయరాదు వార్ధా విద్యావిధానము ఇతర విద్యావిధానములకన్న మరింత అధ్వాన్నముగ నున్నది. గాంధీసూత్రములలో పడి వుపాధ్యాయులు కొట్టుకొనరాదు. అటుల వారుచేసిన, విద్యార్థులలో సరియైన దేశభక్తిని పెంపొందింపజాలరు విద్యార్థులయందు సరియయిన దేశభక్తిని క్షాత్రతేజమును వృద్ధి జెందింపవలెను. దేశభక్తి, కులతత్వమునకు పొత్తు కలియదు. అటులనే దేశభక్తికి, నిరపాయమునకును సర్వవిధగ సరిత్యాగికిగాని సామాన్యులకు అహింస ఆచరణీయము గాదనిరి.

లంక సత్యంగారు ఇంగ్లండులో ఉపాధ్యాయ సంఘములకు రెండులక్షలసభ్యత్వము వున్నటుల, భారతదేశములో అభివృద్ధిగావలెనని చెప్పుటతో సభ ముగిసెను.

ద॥భా॥ హిందీ ప్రచారకసభ

ఉత్తీర్ణులకు సర్టిఫికేట్ల నిచ్చుట

చెన్నపురి, సెప్టెంబరు 15:—

ప్రొ॥ జె. జె రుద్రాగారి అధ్యక్షతన జరిగిన సభలో గత ఫిబ్రవరిలో హిందీపరీక్షలం దుత్తీర్ణులైనవారికి నిన్నసాయంత్రము సర్టిఫికేట్లు పంచబడెను.

కార్యదర్శి ఎం. సత్యనారాయణగారు ద॥ భారత హిందీప్రచారకసభవారికృషిని తెలిపిరి. నగరములో 287 హిందీపరీక్షలకు కూర్చొనిరనియు, 199 గురు అందులో వుత్తీర్ణులైరనియు, అందు 65 గురు స్త్రీలనియు, చెప్పిరి

ప్రొ॥ రుద్రాగారు ద॥ భారత హిందీప్రచారకసభవారికృషిని ప్రశంసించుచూ కాంగ్రెసు ప్రభుత్వమువారి వుత్తర్వును ప్రస్తుత ప్రభుత్వము తొలగించినను, ఇంతమందివిద్యార్థులు పరీక్షలకు వచ్చుట, ప్రజలకు ఈ భాషయందు గల అభిరుచిని తెలుపుచున్నదనిరి

అంత్యాభివందనములతో సభ ముగిసెను.

సరిహద్దుల యందు సంఘర్షణములు

రుమేనియా ప్రభుత్వపు ప్రకటన

బుకారెస్టు, సెప్టెంబరు 14:—

రుమేనియా ప్రభుత్వమువారీ క్రింది ప్రకటన గావించిరి:—

రుమేనియా సరిహద్దులయందు సంఘర్షణముల గురించి విదేశరాజ్యముల రేడియోలు అసత్యపు వార్తలు ప్రకటించుచున్నవి. రుమేనియా ప్రభుత్వము ఇతరరాజ్యములను సంఘర్షణమునకు లాగుటలేదు. అట్టి ఉద్దేశము కూడ ప్రభుత్వమునకు లేదు. ఇతరరాజ్యములు రుమేనియాను కయ్యమునకు లాగుటలేదు. కాని రుమేనియా సరిహద్దులను అతిక్రమింప గావింపబడు ప్రయత్నములను ప్రతిఘటింపవలయునని కూడ సరిహద్దులయందున్న సేనలకు కఠినముగ ఉత్తర్వు లివ్వబడినవి.

మైకేలురాజు తల్లిని కలసికొనుట

10 సం॥ ప్రవాసములోనున్న రాజమాత

బుకారెస్టు, సెప్టెంబరు 14:—

10 సం॥ కాలము ప్రవాసమునందున్న రాజమాత హెలెన రాణి నేటిసాయంత్రము రుమేనియా యుగోస్లేవియా సరిహద్దులు చేరినది. మైకేలు రాజుగారు సరిహద్దులకు ప్రయాణమైవెళ్లి తన తల్లిని కలుసుకొనిరి. రైలు బండినుండి తలిదిగగానే సంతోషావేశములతో మైకేలు రాజుగారు పరవశులయ్యెను. ఉత్సాహముతో ప్రజలు రాజమాతకు స్వాగతమొసగిరి. ప్రధాని బారలు అంతోనెస్కుగారు స్టేషనుకుపోరాదేదు. మైకేలురాజుగారు తల్లితో బుకారెస్టుకు ప్రయాణమైరి.

మందసా దొమ్మికేసు

ముద్దాయిలు తాము నిరపరాధులనుట

తీర్పుకు వాయిదా

విశాఖపట్నం, సెప్టెంబరు 12:—

నిన్నటిరోజున విశాఖపట్నం సెషన్సుజడ్జి ఏ. జే హాపెల్ ఐ సి. యస్. గారియెదుట మందసా దొమ్మికేసు విచారణ ముగిసెను. జడ్జిగారు తీర్పు చెప్పుట వాయిదాపడిరి. ముద్దాయి లందరు తాము నిరపరాధులని వాదించిరి.

1 వ ముద్దాయి గొల్లకొన్నయిట్లు దెలిపెను. ఏప్రిలు 1 వ తేదీని పోలీసువారు గ్రామమునకు వచ్చి కొందరు జనులను పిలిచి నన్ను కలిపి 7 గురిని అరెస్టు చేసిరి అరెస్టుచేయబడ్డ 7 గురిని రోడుమీద ఆగియుండిన బండివద్దకు పిలుచుకొనిపోయిరి సబ్ ఇన్‌స్పెక్టరు నా వెంబడి వచ్చెను బంధింపమీపించగనే దాని నెక్కమనిరి నుయ్యులను భయపడవద్దనియు, జాయింటు మేజిస్ట్రేటు ఎదుట పెట్టినపుడు స్వంతపూచీలమీద విడుదలచేయవలెనని మేము కోరి విడుదల పొందవచ్చునని కూడా సబ్ ఇన్‌స్పెక్టరు చెప్పెను. పోలీసువారే మమ్ము జాయింటు మేజిస్ట్రేటువద్దకు పిలుచుకొని పోయిరి ఎవరును మమ్ము బండినుండి బయటలాగుటగాని రక్షించుటగాని చేయలేదు. అది సంతరోజు మేము జాయింటు మేజిస్ట్రేటువద్దకు పోయేసరికి మందసా దివాను తనమోటారు బండిలో అక్కడికి వచ్చియుండెను' వెంటనే పోలీసు డిప్యూటీ సూపర్నెంటు దివానువద్దకు వెళ్లి వారియదుట కొంతసేపు మాట్లాడుకొనిరి. దివానుకడనుండి పోలీసు డిప్యూటీ సూపర్నెంటు రాగానే తుపాకి కాల్పులు ప్రారంభింపబడెను. అంతట జనులు చెదరిపోయిరి. చీకటిపడేవరకు ఖైదీలను మేము అక్కడే యుండి, ఎవరు అచ్చోటలేనందున యిండ్లకు వెళ్లితిమి ఈసంభవమునకు ముందు ఒకపక్షము రోజులలో 20 రోజులకో పూర్వము మందసా సంస్థానపు ఉద్యోగులు రాజమణిపురమునకు వచ్చి జనులపిస్తు చెల్లించనియెడల తుపాకితో కాల్పునటుల చెదరించిరి.

రెండవ ముద్దాయి 1 వ ముద్దాయి వాజ్మూలముతో తానుకూడా చెప్పెను.

మూడవ ముద్దాయి చాలా వరకు 1 వ ముద్దాయి చెప్పిన విషయాలనే చెప్పి బుదారిసింగి ఆడవిమండి అధికారుల అనుమతిని బడనియే తాను కలప దెచ్చుకొన్నట్లును, అనుమతిపత్రమును కూడా అధికారులకు తన భార్య చూపెననియు అట్లయినప్పటికిని ఏప్రిలు 1 వ తేదీని పోలీసువారు తన్ను అరెస్టు జేసిరనియు నుడివెను. తన కే అపరాధము తెలియదని నాల్గవముద్దాయి తెలిపెను.

5, 6, 7 ముద్దాయిలు 1 వ ముద్దాయి వాజ్మూలముతో దాఖలు చేసిరి.

తాను నేరస్థలమున ఆ సమయమున లేదని 8 వ ముద్దాయి వాదని పెట్టెను.

అపరాధము జరిగిన స్థలమున తాను లేనట్లును, అక్కడికి చాలా దూరమున రోడు మీద నిలిచియుండినట్లును 9 వ ముద్దాయి చెప్పెను.

10 వ ముద్దాయి తాను కంసాలి యనియు, తనకు సంస్థానమునకు ఏలాటి సంబంధము లేదనియు 8, 9 ముద్దాయిలు రంగరావును కొట్టారని తాను చెప్ప నిరాకరించినందుకే తన పైకేసు మోపబడెననియు తెలిపెను.

తా నాసమయమున జ్వరముతో లేవలేపండినందున పోలీసుల తుపాకికాల్పులవిషయ మేమీ తనకు తెలియదని 11 వ ముద్దాయి చెప్పెను. 12, 13, 14, 15, 16, 17 ముద్దాయిలు తమపై అబద్ధపు కేసు పెట్టబడెనని పలికిరి

18 వ ముద్దాయి యిటు పలికెను:-నేను పద్మనాభం అనుపేరిగల పిడిమందసానుండి మా గ్రామమునకు తిరిగివచ్చుచుండగా పోలీసుదళము, 7 గురు ఖైదీలతో రాజమణిపురంపాలాలవద్దనుండిరి. మేమిద్దరున్ను యింకా ముగ్గురున్ను పూచీయుండే యెడల 7 గురు ఖైదీలను వదలివేసెదమని తాలూకా మేజిస్ట్రేటున్ను పోలీసుడిప్యూటీ సూపర్నెంటున్ను చెప్పిరి. నేనున్ను పద్మనాభం అనునతడున్ను పూచీబాండు సంతకముజేసితిమి ఇంకా ముగ్గురు ఆ బాండుకు సంతకము చేయ సిద్ధముగానుండిన సమయమున దివానుబండి అరుదెంచెను. అపుడు దివాను డిప్యూటీ సూపర్నెంటు మాట్లాడుకొనిరి. అంతట ఎవరిపూచీకత్తు అవసరములేదనిదెలిపి అందరిని పొమ్మనెను. ముద్దాయిలు తరువాత వెళ్లిపోయిరి. రెండు రోజులయిన తరువాత పోలీసులు నావద్దకువచ్చి తప్పకు సాక్షము చెప్పమనికోరిరి నేను నిరాకరించినందుకు నామీద కేసు పెట్టబడెను. ఇతర ముద్దాయిలకూడా పై విధముననే వాజ్మూలమిచ్చిరి

డిఫెన్సు సాక్షుల విచారణ సమయము వచ్చినపుడు ముద్దాయిల తరపున న్యాయవాది శ్రీ బి. హయ్యాశాస్త్రిగారు, డిఫెన్సుసాక్షు లెవరని విచారించుటలేదని తెలిపిరి.

అంతట ఉభయపక్షముల వాదనలు ప్రారంభమయ్యెను.

పబ్లికు ప్రాసిక్యూటరు వాదన

శ్రీ. కే వి రత్నంగారు పబ్లికు ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషనుతరపున సాక్ష్యమును వివరించుచూ అడవిమండి కలప దొంగిలింపబడినట్లయితే నేరస్థులపై సంస్థానమువారు కేసులు పెట్టియుండవచ్చునేగాని పోలీసుదళము రాజమణిపురమునకు పోవలసిన ఆవశ్యకతే లేదని క్రాసుపరీక్షమూలమున భావము కలిగింపబడెను. కాని మార్చి 30 వ తేదీని బుద్ధిపూర్వకముగ ప్రభుత్వోద్యోగులను ఎదిరించినవారిని అరెస్టుచేయవలెనను ఉద్దేశ్యముతోనే పోలీసులు రాజమణిపురమునకు పోవలసివచ్చెనని తెలిపిరి. గ్రామస్థులు పూచీకత్తు నొసగుటకు ఎపుడు నిరాకరించిరో పూచీకత్తు తీసుకొనవలెనని పట్టు పట్టకుండా అరెస్టయిన వారిని జాయింటు మేజిస్ట్రేటు వదలివేయవలసియుండెనని కూడా డిఫెన్సు పక్షముచే సూచింపబడెను. జాయింటు మేజిస్ట్రేటు అట్లు చేసియుండిన యడల చట్టవిరుద్ధంగా నడిచేవారికి భయపడి వారు తమ అధికారమును వదలుకొన్నట్లే యగును

డిఫెన్సు న్యాయవాది ప్రత్యుత్తరము

ముద్దాయిల తరపున న్యాయవాది శ్రీ బి హయ్యాముశాస్త్రిగారిట్లు వాదించిరి: మందసా సంస్థానపు ప్రస్తుత రాజాగారు రెండేండ్ల క్రింద అధికారమునకు వచ్చిరి తరువాత కొద్ది రోజులలోనే ప్రస్తుత దివాను కూడా అధికారమునకు వచ్చెను. ఎస్టేటు కోర్టు ఆఫ్ వార్డ్సు పాలన క్రింద నుండినపుడు రైతులు అభినూనముతో ఆదరింపబడుచుండిరి. ఇప్పటి దివాను ఉద్యోగానికి వచ్చి జరిగిన 18 నెలలలో ఎస్టేటుకు చెందవలసిన కిస్తీ దాదాపు 2 లక్షల రూపాయలు బాకీపడెను. అందువల్ల జమీందారు కష్టాలకు లోనయ్యెను. సంస్థానోద్యోగులు బలవంతముగా చెదరింపులచేత కిస్తీని వసూలుచేయ యత్నించిరి. పిదప దానివల్ల ప్రయోజనము గానకుండా రైతులను పోలీసుల సాహాయ్యముతో భయపెట్టి పన్ను వసూలుచేయ ప్రయత్నించిరి. ఈ ఉద్దేశ్యముతో దివాను జిల్లా మేజిస్ట్రేటువర్గముయొక్క పోలీసు అధికారుల యొక్క సహాయ్యము కోరుచు తంతివార్తలను పంపిరి. మార్చి 31, ఏప్రిలు 1 వ తేదీలందు మేజిస్ట్రేటులను పోలీసు అధికారులను రాజమణిపురమున నుండినప్పటికిని రైతుల అభిప్రాయమును తెలిసికొనుటకు వారు యత్నించకనే దివాను చెప్పినటులెల్ల చేసిరి.

అరెస్టులవిషయమున ముద్దాయిలు ప్రతిఘటించలేదు. జాయింటుమేజిస్ట్రేటును రమ్మని తాలూకా మేజిస్ట్రేటు కోరుటకు ఆవశ్యకతే లేకుండెను. ఆ జాయింటుమేజిస్ట్రేటు పూర్వము ఎస్టేటుకు లెక్కరుగానుండి అపుడు రైతులకు కిస్తు రేమిమనియిచ్చియుండిన కారణమున, వారు రాగానే రైతులు తమ కష్టాలు చెప్పుకోవలెనని చాలమంది వచ్చిరి అరెస్టయినవారు జాయింటు మేజిస్ట్రేటువద్దకు వెళి పూచీకత్తుమీద విడుదల బడయవచ్చునని పోలీసులే అరెస్టయిన 7 గురికో చెప్పిరి. వారు పోలీసుకాపలాలోనే జాయింటు మేజిస్ట్రేటువద్దకువచ్చి విడుదలకై బాండు తగురగుమండేసమయమున దివాను అక్కడకు వచ్చెను. అతడు డిప్యూటీ సూపర్నెంటుతో మాట్లాడి పూచీకత్తులను అంగీకరించుటకు నిరాకరించెను అంతట పోలీసులు తుపాకులు ప్రేల్చుట ప్రారంభించిరి జనసమూహమున నుండినవారు చాలమంది మందసాలో జరిగిన సంతనుండి మరలుచుండినవారే అయి యుండిరి. ఈకేసు పూర్తిగా అబద్ధమని శ్రీ హయ్యాముశాస్త్రిగారు తనవాదమును ముగించిరి

పెద్దన్నజడ్జి తీర్పును వాయిదా వేసెను.

సింధురాష్ట్రమున అరాజకము

హిందువులు గ్రామములవదలి లేచిపోవుచుండుట

మత ద్వేషముల ప్రచార ఫలితము

కాంగ్రెసు, ముస్లిం లీగు, హిందూసభ, ప్రభుత్వములకు మహాత్ముని హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబరు 15:—

మహాత్ముడు నేటి హరిజన్‌లో సింధు రాష్ట్ర పరిస్థితులగురించి ఈక్రింది విధముగ వ్రాసెను:—

శ్రీ తారాచందు డి. గజ్రా, శ్రీ సి. టి. వలేచాగార్లు కలసి, ఈక్రింది లేఖను ముద్రించి పంచిపెట్టిరి

"ప్రస్తుతము సింధురాష్ట్రములో వ్యాపించియున్న అరాజక పరిస్థితులు" అనే శీర్షికతో ప్రకటించబడిన కరపత్రమును మీకిదివరగకు పంపియుంటిమి. అది మీకందియుండు నని నమ్మెదము. "సింధురాష్ట్రమున వ్యాపించియున్న అరాజకముచే ప్రజలకు గలుగుచున్న ఆర్థిక కష్టములు." అను శీర్షికతో ప్రకటింపబడిన మరియొక జాబు నిందుతో మీకు పంపుకొనుచున్నాము ఇది, ప్రభుత్వమువారినుండిగాని, ప్రజలనుండిగాని ఏవిధమగు ఆర్థిక సహాయమును లేకుండ, తమ గ్రామములవదలి పెట్టి ఇతర ప్రాంతములకు శరణార్థులై పోవలసివచ్చిన దురదృష్ట వనితలకు వేలకొలది జానపదుల విషాదగాథ ఇట్టిది మరియే దేశమునందైన సంభవించియున్నదో ప్రపంచమంతటి దృష్టిని గూడ ఆకర్షించి సమస్తజాతుల సహాయమును ఆకర్షించియుండెడిది. మా రాష్ట్రీయ వ్యవహారములయందు మీరితోధికమగు శ్రద్ధను గన్పరచుచుందురని ఆశించెదము.

పై జాబునం దుదహరింపబడిన కరపత్రమునుండి ఈ క్రిందివాక్యముల నిచట నుల్లేఖించుచున్నాము:

సింధునందు ప్రస్తుతము వ్యాపించియున్న అరాజక పరిస్థితులవలన రాష్ట్రముయొక్క ఆర్థికస్థితి పూర్తిగ శిథిలమైపోవుచున్నది. గ్రామజీవితము ఇంతయుమించు పూర్తిగ నాశనమైపోవుటకు సిద్ధముగనున్నది. ఈ రాష్ట్రమునందు, వ్యవసాయకులకు పాడిపశువులు, యెడ్లు ఈ రెండే ప్రధానమగు ఆస్తి. అవియే వారికి జీవనాధారము. పశువులదొంగతనములు ఇటీవల విపరీతముగ హెచ్చిపోవుటవలన, వ్యవసాయకులకుగల ఈ రెండు తరగతుల ఆస్తులునుగూడ అదృశ్యమై పోవుచున్నవి వ్యవసాయకులు పగలంతయు పొలములలో పనిచేసివచ్చి తమఆస్తుల రక్షించుకొనుటకుగాను, రాత్రిఅంతయు జాగరము లొర్పవలసివచ్చుచున్నది.

హిందువుల అవస్థలు

గ్రామములయందలి హిందువులు, ఈ దొంగలను, బందిపోటుదార్లను ప్రతిఘటించి ఆత్మరక్షణ మొనర్చుకొనజాలకున్నారు. అందుచే వారు చిన్నచిన్న గ్రామములనువదలి పెద్దగ్రామములకు లేచిపోవుచున్నారు పెద్దగ్రామములలోనివారు పట్నములకు లేచిపోవుచున్నారు. హిందువు లేవిధముగ తమ గృహములనువదలి గ్రామములనుండి లేచిపోవలసివచ్చుచున్నదో తెలిసికొనుటకుగాను, హైదరాబాదు తాలూకా గ్రామముల గురించి శాసనసభ్యులకు ప్రొఫెసరు ఘనశ్యామ్ (కాంగ్రెసు - హైదరాబాదు - గ్రామనియోజకవర్గము) గారు తయారుచేసిన లెఖ్ఖల క్రింద నుదహరించుచున్నాము. చాల గ్రామములనుండి - హిందు కుటుంబములన్నియును గూడ పూర్తిగ లేచిపోయిరి. మిగిలిన గ్రామములలో చాలవరకు - హిందువులలో నూటికి 50వంతులు లేదిపోయిరి."

ఆ యంకెలప్రకారము, ఒక్క హైదరాబాదు తాలూకాలోనున్న 41 గ్రామములలో 17 గ్రామములు ఒక్క కుటుంబముగూడ లేకుండ హిందువులందరును లేనిపోయిరి. మిగిలిన గ్రామములలో కొన్నిటియందు ఒక్కొక్క కుటుంబము మాత్రమే నిలచివున్నది మిగిలిన గ్రామములన్నిటిలోను, హిందూకుటుంబములలో సగముకంటె నెక్కువకుటుంబములు లేదిపోయెను.

పై సంఖ్యలనుగురించి ఆ కరపత్రములం దింకను ఇటుల దెలుపబడెను. "ఈ సంఖ్యలయొక్క అర్థమును పూర్తిగ నవగాహనమొనర్చుకొనవలెనన్నయెడల ఈక్రిందివిషయముల జ్ఞప్తియందుంచుకొనవలెను. హైదరాబాదుతాలూకా సైనికముగ చాల అనుకూలమైనప్రాంతమునగలదు అసలు హైదరాబాదుజిల్లాయే రాష్ట్రమునకు మధ్యభాగమునందున్నది తూర్పుపశ్చిమాద్దు అనుఎడారియు, ఉత్తరదక్షిణాద్దు అను పర్వతప్రాంతములునుగూడ దీనికి చాల దూరముగ నున్నవి. ఈ జిల్లాయందుగూడ హైదరాబాదు తాలూకా, జిల్లాముఖ్యపట్టణమునకు చుట్టునునున్నది అందుచే నీరాష్ట్రమున నింత అనుకూలమైనతాలూకా మరియొకటి లేదని చెప్పవచ్చును. ఇటీవల జరిగిన దారుణ దురంతముకు భంగమైనసక్కటకు కూడ హైదరాబాదుకంటె చాలదూరము. అట్టిచో-అంత అనుకూలమును సురక్షితమునగు హైదరాబాదు తాలూకాయందలి పరిస్థితులే పై విధముగ నున్నపుడు, చాలదూరముగ నున్నదాదు, జఠోబాద్, లర్కానా, సక్కరు జిల్లాల తాలూకాలలోని గ్రామములందలి వ్యవహారపరిస్థితులెటులుండునో, వేరుగ చెప్పనక్కరలేకుండ ప్రతివారును సులభముగ నూహించుకొనవచ్చును."

మహమ్మదీయులకు గూడ నష్టకరమే

ఆకరపత్రమునందలి ఇతరభాగముల నేనిచట నుదాహరింప నక్కరలేదు. సింధురాష్ట్రమున హిందువులకు సంభవించిన దారుణవిపత్తులను ఏమాత్రమును అతిశయోక్తి లేకుండ నిర్వికారభావముతో పత్రమున వివరింపబడెను. ఈవిత్తు ఫలితములు క్రమముగ మహమ్మదీయులకుగూడ వ్యాపించుచున్నవని అందు నిరూపింపబడెను. సింధురాష్ట్రమునందలి హిందువులు సాహసవంతులు సింధురాష్ట్రమున గల మహమ్మదీయవ్యవసాయకులకు గల ఆవశ్యకతలను హిందువులు సమకూర్చుచుందురు. అందుచే నీయుభయులు నొకరిక

కాంగ్రెసు వర్కింగు కమిటీ
నిర్ణయము

ఆంధ్రపత్రిక

1940 సం. సెప్టంబరు 15 తేది ఆదివారము

కాంగ్రెసు అహింసాతత్త్వముపై
మహాత్ముని వివరణ

బ్రిటనుపై నిరంతర విమానదాడులు

లండనులో 6 సార్లు హెచ్చరికలు గావింపబడుట

విమానవిధ్వంసక వ్రతిక్రియలు బాగుగా పనిచేయుచున్నవి

ఫ్రెంచితీరమున బ్రిటిషువారి తీవ్రవిమానదాడులు

లండన్, సెప్టెంబరు 14:—

నేటి ఉదయము లండనులో 2 విమానదాడి హెచ్చరికలు గావింపబడెను. ఈ యుద్ధములో నింత స్వల్పకాలము హెచ్చరిక లెప్పుడును గావింపబడియుండలేదు. వీనిలో నొక్కటి గూడ ఒక గంటకాలము జరుగలేదు.

మొదటి విమానదాడిలో ఒక జర్మను విమానము వళకుతిప్పి లండను ఆగ్నేయ భాగమున అధోముఖమయ్యెను. రెండవ దాడిలో ఒక్క జర్మను విమానము మాత్రము ఆగ్నేయ దిక్కునుండి చాల ఎత్తుగా ఎగురుచు వచ్చుచుండుట గానవచ్చెను.

ఇంగ్లండు నైరుతిభాగమునను, వేల్సు, ఈశాన్య భాగములలోను గూడ జర్మను విమానములు ఎగిరెను. ఉ॥ 8-29 గంటలకు ఖీరంగిమోత వినబడలేదు. ఒక్క శత్రువిమానము మాత్రము ఒక్క నిమిషమాత్రము కనబడెను.

విమాన విధ్వంసక ప్రతిక్రియలు

రాత్రి విమానదాడులలో జర్మను విమానములు విమానవిధ్వంసక ఫిరంగులపై బాంబులు వేయప్రయత్నించెను. కాని అవి సరితప్పి అచ్చట నిచ్చట పడెను. శత్రువిమానములను పడగొట్టుటకు కొత్తరకపు బలూన్ బ్యాంతేజి అమలుచేయబడుచున్నది. ఇదివరకే జర్మను విమానములు చాలాసైగా ఎగురుచున్నవి. ఇకమీదనవి యింకను యెత్తుగా యెగురవలసి యుండును. ఈ క్రొత్తరకపు సాధనములవలన నిటీవలనొక శత్రువిమానము నాశము చేయబడెను.

రాజభవనమునకు నష్టము

ఉదయము 10-2 గంటలకు లండనులో రెండవ విమానదాడి హెచ్చరిక గావింపబడెను 16 నిమిషములలో శత్రువిమానములు తిరిగివేయబడెను. నష్టము జరిగినట్లు తెలియరాలేదు. గత రాత్రి బకింగ్‌హాం పాలెసువద్ద వేయబడిన 5 బాంబులలో నొకటి ఉదయము ప్రేలెను. ఇది ప్రేలుటవలన నష్టముతగ్గుటకుగాను పోలీసులును, మిలిటరివారును యిసుకఒస్తాలను చట్టు నుంచిరి. ఐనను రాజభవనముయొక్క రతిస్తంభము, చాలభాగము కప్పుపాడయ్యెను. రాజభవనముయొక్కనుడికి కొంతనష్టము కలిగెను నీటి కొళాయిగొట్టును పగిలి జంక్షనాలకు తివాసీలకును నష్టము కలిగెను.

మూడవ హెచ్చరిక

మ॥ 2-50 గంటలకు మూడవవిమానదాడి హెచ్చరిక జరిగెను. విమానములు వెళ్లినవెనువాడము 4-7 గంటలకు గావింపబడెను. ఈ విమానదాడి జరిగినప్పుడు విమానవిధ్వంసక ఫిరంగులమోతలు మధ్యలండనులో వినబడుచుండెను లండను మధ్యభాగమున డాబాలమీద నెక్కి చూచినవారికి పైన నెత్తిమీద శత్రువిమానములు కనబడెను. అపుడపుడు బాంబుప్రేలుళ్లు వినవచ్చెను. హెచ్చరిక జరుగుటకు కొంచెము పూర్వము శత్రువిమానములు పైరుతి, ఆగ్నేయ దిక్కున రెండు ప్రదేశములు ఇంగ్లండులోని మిడ్లాండ్సులోనికి వచ్చుచుండెనని నమ్మబడుచున్నది.

నాల్గవ విమానదాడి హెచ్చరిక

లండను ప్రాంతమున నాల్గవ విమానదాడి హెచ్చరిక సాయంత్రం 5-19 గంటలకు గావింపబడెను. విమానములు వెళ్లిపోయినట్లు 6-14 గంటలకు హెచ్చరిక గావింపబడెను

మధ్యాహ్న సమయమున జర్మనులు ఒంటరిగాగాని, లేక చిన్న సమూహములుగా చేరిగాని ఇంగ్లండు ఆగ్నేయభాగమునున్న దేశరక్షణ యేర్పాటులను చూచిరి ఒక పైమానకుడు తన తుపాకుల నుపయోగించెను. తనవద్దనున్న చిన్నబాంబులను, పూనెబాంబులను క్రిందికి విడిచెను బ్రౌనుహాల్, ఎసెంగ్లీహాలు గుడి, ఫుస్తకి భాండాగారము నష్టపడెను. కాని ఒక్కడుమాత్రము మరణించినట్లు తెలియవచ్చెను రెండు పాడరవస్టేట్లలో అగ్నిరగుడుకొనెను కాని స్టిఅప్ పుంద్వారా వానిని ఆర్పిరి మరియొకతీర పట్టణమందు వేయబడిన బాంబులవలన ఒక స్త్రీ మరణించెను మరి లక్షాంతి కిటికీలు బ్రద్దలయ్యెను ఈశాన్యము, ఆగ్నేయము, కేంద్రములలో శత్రువిమానములు కనబడినట్లు తెలియుచున్నది. కాని కొలది సంగ్రహములలోమాత్రము బాంబులు వేయబడెను లండనులో ఒకచోటెనదగ్గరగా బాంబులుపడెను ఒకశత్రువిమానము కూల్చబడెను.

5 వ విమానదాడి హెచ్చరిక

సా॥ 6-44 గంటలకు 5 వ విమానదాడి హెచ్చరిక లండనులో గావింపబడెను. ఈ దాడిలో చాల జర్మనువిమానములు లండనుపై చాలసేపుగా ఎగురుచు వెళ్లెను. అవి బాంబులువేయట్లు కనబడలేదు. క్రిందనుండి ఫిరంగులు ప్రేల్చబడలేదు.

11 విమానములు పడగొట్టబడుట

విమాన మంత్రివర్గమువారి ప్రకటన యొకటి యిట్లున్నది:—

వేకువజామున అనగా రాత్రి దాడులలో విమానవిధ్వంసక ఫిరంగులచే రెండు శత్రుబాంబర్లు పడగొట్టబడెను. అనగా రాత్రి మూడు పడగొట్టబడెను. 2 విమానములు పడగొట్టబడినట్లు అదివరకే ప్రకటింపబడెను. అవిగాక 6 విమానములు మన ఫైటర్లచే పగలు పడగొట్టబడెను. అర్ధరాత్రి నుండి సా॥ 7-30 వరకు పడగొట్టబడిన విమానములు 11, మన ఫైటర్లు నాల్గు కనబడుటలేదు. కాని ఒక విమానచోదకుడు క్షేమముగా నున్నాడు.

6 వ విమానదాడి

6 వ విమానదాడి అంతమై శత్రు విమానములు వెళ్లిపోయెనని రాత్రి 8-1 గంటలకు హెచ్చరిక గావింపబడెను తిరిగి విమానములు వచ్చుచున్నవని 8-39 గంటలకు హెచ్చరిక గావింపబడెను. 13 నిమిషములైన తరువాత విమానములు వెళ్లిపోయినట్లు హెచ్చరిక గావింపబడెను.

అర్ధరాత్రి గడచిన తరువాత అనగా 12-20 గంటలకు తిరిగి లండనులో విమానదాడి హెచ్చరిక గావింపబడెను.

నష్టము ఎక్కువలేదు

ప్రభుత్వము వారి ప్రకటన

ఆఖరు విమానదాడి ముగిసినట్లు హెచ్చరిక జరిగిన తరువాత మధ్యాహ్నమువరకు జరిగిన విమానదాడులలో జరిగిన నష్టము తెలియజేయుచు దేశరక్షణ మంత్రివర్గమువారు ఒక ప్రకటన గావించిరి దానిలో నీ క్రింది విషయములు కలవు. ఉదయమంతయు శత్రువిమానములు దాడులు చేయుచునే యుండెను లండను ప్రాంతములో బాంబులు వేయబడెను. మరియు ఇంగ్లండు ఆగ్నేయభాగమున తూర్పాంగ్లియాలోగూడ బాంబులు వేయబడెను. దక్షిణతీరమున ఒకపొగమాలకు ఆసుపత్రికి దెబ్బతగిలెను. ఇతరస్థలములలో యిండ్లకు స్వల్పనష్టము కలిగెను. మధ్యాహ్నసమయమున ఇంగ్లాండు నైరుతి భాగమున బాంబులు వేయబడెను. కాని నష్టము బహుస్వల్పము. దక్షిణతీరమున చాలపట్టణములపై బాంబులు వేయబడెను. బ్రైటనులో తప్ప మరెచ్చటను నష్టము హెచ్చుగాలేదు. బ్రైటనులో చాలమంది చనిపోయిరి. చాలమంది గాయపడిరి ఈస్టబోరనులో గూడ కొన్నియిండ్లు పాడయ్యెను. కొందరు మరణించిరి ఇంగ్లండు వాయవ్యభాగమున కొప్ప ప్రేలుడు బాంబులు వేయబడెను. పారిశ్రామిక భవనములకు దగ్గరగా తీవ్రనష్టము జరిగెను. లండను ప్రాంతమున మధ్యాహ్న సమయమున రెండు దాడులు జరిగెను వీనిలో నైరతిభాగమున ఒకదేవాగారముకు దెబ్బతగిలెను. మధ్యాహ్నం జరిగిన ఈ దాడులలో జరిగిన నష్టమునుగూర్చి నివేదికకై వేచియున్నారు లండనులో యెక్కువ నష్టము జరుగలేదు. చనిపోయినవారిసంఖ్యగూడ హెచ్చుగాదు

గొప్ప విమానయుద్ధము

ఆగ్నేయదిక్కునుండి 300 జర్మనువిమానములు మధ్యాహ్నము రెండువిమానదాడుల సమయమున లండనుచేర నెంతో ప్రయత్నించెను కాని బ్రిటిషుఫైటరు వానిని తరిమివేసెను. శత్రువిమానములకు బాంబులుకేరుట నవకాశము కలుగలేదు. రెండవవిమానదాడి సమయమున జరిగినంత గొప్పయుద్ధము తానెన్నడు చూచియుండలేనని ఒకప్రేక్షకుడు చెప్పెను. మేఘములకు పైగా 200 విమానములు యుద్ధములో పాల్గొనెనని ఆతడు చెప్పుచున్నాడు.

మూడవ విమానహెచ్చరిక జరిగినప్పుడు లండను ప్రాంతమున బాంబులు పడెనని యిప్పుడు తెలియవచ్చినది కొంతజననష్టముకలిగెను. లండను ప్రాంతమునందు ఒక దేవళముదగ్గరగా బాంబు పడి పరిసరకిటికీలను బ్రద్దలుచేసెను. చప్పుళ్లు సుమారు 75 మంది సురక్షితముగా నావలికొంపలో బడిరి ఈ గుడి వాటర్లూయుద్ధము జరిగిన పంచత్సరమున కట్టబడెను.

దక్షిణ ఆఫ్రికాహౌసుకు నష్టము

ఇదివలజరిగిన విమానదాడులలో నష్టపడిన భవనములలో న్యాయస్థానములు, దక్షిణ ఆఫ్రికాహౌసు కలవు.

విమానము వెడలగొట్టబడుట

బ్రిటిషు విమానము జర్మను విమానము నొకదానిని సముద్రమువైపు వెడలగొట్టుచుండగా [illegible] సముద్రతీర పట్టణముపై దాడిచేసి 7 బాంబులు వేయబడెను. ఒకబాంబు ఒకగుడికాణమునకు తగిలినప్పుడు చాలమంది గాయపడిరి. తమ యింటివద్ద ఒకబాంబు ప్రేలినప్పుడు కొంగ్రెసుడ్డివారు గాయపడిరి శత్రువిమానము సముద్రములో పడగొట్టబడెనని తెలియుచున్నది.

బర్లిను నగరము



బ్రిటిష్‌వైమానికుల దాడులకు గురియగుచున్న బర్లిను నగరములో వార్‌పాయరు స్టేషను. ఈ రైల్వే బ్రిడ్జి 500 అడుగులు పొడుగు, 91 అడుగులు వెడల్పు కలిగియున్నది. 1894 సంవత్సరములో నిర్మింపబడెను.

రాత్రి ఫ్రెంచి, బెల్జియము తీరములయందలి పోర్టులలో, డాకులలోని శత్రువావలపై బ్రిటిషు విమానదళమువారు బాంబులువేసిరి. ఒకచో కట్టివేయబడిన వావలు పగులగొట్టబడెను. బోలోనులో అగ్నిప్రమాదములు కలిగింపబడెను. కేలే, డన్‌కర్కు, ఆస్టెండు, ఆంట్వెర్పులయందలి రేవుస్థలములు గూడ తగులబెట్టబడెను. నిన్న రాటర్‌డామునద్ద ఇజ్‌సెల్‌మాండు నదిలో కట్టివేయబడిన వావలపై బాంబులు వేయబడెను. జీబ్రుజ్ వద్ద నూనె టాంకర్లను గొనిపోవు యుద్ధనావపై బాంబులు వేయబడెను ఈ నావలో నొకదానికి దెబ్బతగిలి ప్రేలెను. మన విమానములు రెండుమాత్రమయ్యెను. మన ఫైటర్లు రెండుశత్రువిమానములను కూల్చెను.

ఆంగ్లప్రజల ధైర్యము

అమెరికాలో ప్రశంస

న్యూయార్కు, సెప్టెంబరు 14:—

ఈవారము బ్రిటిషువారికి గొప్పపరీక్షా సమయము. ఈపరీక్షలో ఆంగ్లేయులు, ముఖ్యముగా లండనువారు నెగ్గిరి. వారు అసమానమగు ధైర్యము ప్రదర్శించిరి అని అమెరికా పత్రికలు బ్రిటిషువారిని పొగడుచున్నవి పైనుంచి బాంబులవర్షము కురియుచున్నను బ్రిటిషువారు లండనుకు పత్రికలు వారిని వేనోళ్ల పొగడుచున్నవి ఇంగ్లాండుపై జర్మనివారు గావించు దాడులతోబాటు జర్మనీపై బ్రిటిషువారు పలిపినదాడులకుగూడ పత్రికలు ప్రాముఖ్యి మొసంగుచున్నవి (రాయిటర్)

ఫ్రాన్సులోని జర్మని సేనల ఖర్చులు

వీచి ప్రభుత్వము దినమునకు 2 కోట్ల మార్కులు దెచ్చును

బర్లిను, సెప్టెంబరు 14 —

ఫ్రాన్సును ఆక్రమించుకొనియున్న జర్మని సేనల ఖర్చులకుగాను ఫ్రాన్సు ప్రభుత్వము జర్మని ప్రభుత్వమునకు దినమునకు 2 లక్షల మార్కులు ఇచ్చునట్లు ఉభయ ప్రభుత్వములకు ఒడంబడిక కుదరినదని ఒక అధికార ప్రకటన గావింపబడినది. జూన్ 25 తేదీ నుండి ఈ లెక్క ప్రకారం వీచి ప్రభుత్వము జర్మనికి ఖర్చులనిచ్చెదరు. ఇందులకుగాను ఫ్రాన్సు బ్యాంకి ఫ్రాన్సు ప్రభుత్వమునకు 5 వేల కోట్ల ఫ్రాంకుల వరకు అడ్వాన్సు చేయుననికూడ ఒక ప్రకటన గావింపబడినది.

దండయాత్ర అనవసరము

బాలి, సెప్టెంబరు 14:—

బ్రిటనును ఓడగొట్టుటకై దండయాత్ర సలుపుట అనవసరమని బర్లినులోని ప్రభుత్వాధికారులు అభిప్రాయములు ప్రకటించుచున్నట్లు బాస్లిగరు నాక్రిబ్‌టను పత్రిక బర్లిను విలేఖరి ఆపత్రికకు వ్రాయుచున్నాడు

యిట్లున్నది:—రాత్రి శత్రువులు లండనుమీదను దక్షిణవేల్సులో నోరపట్టణముమీదను బాంబులు వేరి. తీరతపడి తరువాత లండనుపై దాడులు సాగింపబడెను దాదాపు రాత్రియంతయు వారు దాడులు చేయుచునే యుండిరి లండను, లండను పరిసరప్రాంతములలో చాలభాగములలో బాంబులువేయబడినను తూర్పు, దక్షిణ, వైరృతిభాగములలో నష్టము హెచ్చుగానుండెను. చాల ప్రాంతములలో యిండ్లు పారిశ్రామికభవనములు నష్టపడెను చాల అగ్నులు రగులుకొనినవానిలో చాలభాగము యిదివరకే ఆర్పివేయబడెను. ఇప్పటన్నియు ఆపోయినవి. దక్షిణతీరములో గొప్ప ప్రేలుడు బాంబులు, చిన్నబాంబులు ఒక పట్టణముపై బడెను. ఇంగ్లండు యితర భవనములకు కొంత నష్టము కలిగెను ఎంతమంది గాయపడినో యింకను తెలియరాలేదు రాత్రి ఒక శత్రువిమానము మన ఫైటర్లచే పడగొట్టబడెను. నష్టపడినవారికి వైద్యోపచారములు వారికి జరుగుచేత మరణించినవారి సంఖ్య చాలతక్కువ

ఛానెల్ రేవుస్థలములపై బ్రిటిష్ దాడులు

లండను, సెప్టెంబరు 14 —

రాత్రియంతయు, వేకువజాము వాల్గంటల వరకు బ్రిటిషు బాంబర్లు ఛానెలు రేవులపై బాంబులువేసెను. బోలోను దక్షిణభాగమునుండి, డన్‌కర్కు ఉత్తరభాగ మువరకు తీరమంతయు బాంబులు చేసిప్పింపబడెను.

ఇంగు విమానయానమై విమానమంత్రివర్గమువారి ప్రకటన యొకటి యిట్లున్నది:—

రష్యాలో సైనిక సన్నాహములు

ప్రజలు ఎక్కువ త్యాగము ప్రకటింపవలెనను కోరిక

పెద్దరాజ్యాల దురాశల పరిణామము మేవిధముగ నుండునో యని రష్యా ఆందోళన

రైల్వే సౌకర్యములను వృద్ధిచేయు ప్రయత్నము

లండను, సెప్టెంబరు 14:—

క్లిష్ట పరిస్థితులు లేర్పడిన వాటి నెదుర్కొనగల అన్ని విధముల సిద్ధముగనుండుటకై రష్యా ప్రభుత్వమువారు తమ సైనిక సన్నాహములను గావించుకొనుచున్నారని మాంచెస్టరు గార్డియను విలేఖరి ఈ క్రింది వివరములను తెలుపుచున్నాడు:—

నాజీ ఫాసిస్టు రాజ్యముల దౌర్జన్యమునకు గురియైన దేశములందలి ప్రజల వలెనే రష్యా ప్రజలు కూడ ఎక్కువ త్యాగమును ప్రకటించి తమ ఖర్చులను తగ్గించుకొని ఎక్కువ కాలము పని చేయవలయునని రష్యా ప్రభుత్వమువారు కోరుచున్నారు. కార్మికులు పని సమయము దినమునకు 8 గంటలకు హెచ్చింపవలయునని సోవియటు ప్రభుత్వమువారుద్దేశించుచున్నారు.

సైనికశాఖా పునర్నిర్మాణము

ప్రాక్పశ్చిమ ఖండములలో దౌర్జన్యమునకు గడంగుచున్న పెద్ద రాజ్యముల దురాశ ఏవిధముగ పరిణమించునో యని సోవియటు అధికారులు ఆందోళన పడుచున్నారని యు, పెద్దరాజ్యము నెదిరించుటకు తమసైనిక సన్నాహములను గావించుకొన రష్యా సంకల్పించుకొని యున్నదనియు, ఇందులకుగాను సైనికశాఖా పునర్నిర్మాణమునిమిత్తమై తమ ఆలోచనలు జరుగుచున్నవనియు రూటరు విలేఖరి తెలుపుచున్నాడు.

రైల్వే సౌకర్యములు

రష్యాలో రైల్వే సౌకర్యములు తక్కువగనున్నవి. రష్యాలో రైలు సంఖ్య మిసుల తక్కువగనున్నది. ఒకముతో రష్యా యుద్ధము చేయవలసి వచ్చినచో ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు యుద్ధసామగ్రిని త్వరితముగ పంపు సౌకర్యములులేవు ఈ కారణమువల్లనే రష్యాలో తాము ఆక్రమించుకొనిన రాజ్యభాగములోని రైల్వేసామగ్రిని రైల్వేబండ్లను తమవశమొనర్చవలయునని రష్యా ప్రభుత్వమువారు రుమేనియా ప్రభుత్వమువారిని గట్టిగ కోరుచున్నారు. స్వీడనునుండి రైల్వే సామగ్రిని అధికముగ తెప్పించుకొనవలయత్నములు జరుగుచున్నవి.

హంగేరీలో రైల్వేబండ్లు తయారుచేయ పరిశ్రమలకు పెద్ద ఆర్డరులు ఇవ్వబడినవి. రష్యాలో మోటారుబస్సులు తయారుచేయు యంత్రాలయము లన్నియు రైల్వే సామగ్రిని తయారు చేయు యంత్రాలయములుగ మార్చబడినవి

ఆధునిక యుద్ధపరికరములు

సైనికశాఖకు కావలసిన ఆధునిక యుద్ధ పరికరములను తయారు చేయుటకు ప్రత్యేకపు టేర్పాటులు గావింపబడుచున్నవి.

సోమరులకు స్థానము లేదు

ఫ్యాక్టరీలలో పని విషయమై అశ్రద్ధ చూపువారిని ఉద్యోగములనుండి తీసివేయుటకై కఠినమగు ఏర్పాటులు గావింపబడినవి మానేజరు స్థానమునందున్న వారైనను సామాన్య కార్మికుడైనను సోమరులకు ఫ్యాక్టరీలలో స్థానమే లేదు.

అమెరికాలో నిర్బంధ సైనిక విధానము

ఫ్యాక్టరీలను స్వాధీనపరచుకొన ప్రభుత్వమునకు అధికారము

కాంగ్రెసు సభలలో బిల్లు ఆమోదింపబడుట

వాషింగటను, సెప్టెంబరు 14:—

నిర్బంధసైనికవిధానమును అమలునకు తెచ్చు బిల్లు నేటినము అమెరికా కాంగ్రెసుసభలలో ఆమోదింపబడెను. సెనేటుసభలో బిల్లునకు అనుకూలముగ 47 మంది ప్రతికూలముగ 25మంది సమ్మతులు నొసగిరి. ప్రతినిధులసభలో బిల్లునకు అనుకూలముగ 232 మంది ప్రతికూలముగ 124 మంది సమ్మతులు నొసగిరి. అధ్యక్షుని సంతకమునకై బిల్లు పంపబడినది.

21 మొదలు 35 సంవత్సరముల వయస్సుగల వారికి ఈ బిల్లు ననుసరించి నిర్బంధముగ సైనిక శిక్షణ ఇవ్వబడును. ఇట్టివారిసంఖ్య 165 లక్షలుండునని అంచనావేయబడినది ఒక్కొక్క పగ్యాళుకు 75 మందికి శిక్ష గరపబడెను. మొదటిజట్టునకు శిక్షణము నవంబరు 1 వ తేది నుండి ప్రారంభమగును. అవసరమేర్పడినప్పుడు న్యాయమగు బాడుగ ఇచ్చి ఫ్యాక్టరీలను స్వాధీనపరచుకొనుటకు ఈచట్టము ప్రభుత్వమునకు అధికార మొసగుచున్నది.

సంరక్షణకార్యములకు మరి 1,340 లక్షల డాలర్లు

వాషింగ్టను, సెప్టెంబరు 14 —

దేశసంరక్షణ కార్యములకుగాను 17340 లక్షల డాలర్లను మంజూరు చేయవలయునని కోరుచు అధ్యక్షుడు కాంగ్రెసుసభల కొకసందేశము పంపిరి. నిర్బంధసైనికశిక్షణవిధానమును అమలునందుంచుటకై అనుఖర్చు 250 లక్షల డాలర్లు ఈపైమొత్తములోనే చేరియున్నది.

బ్రిటనునావ మునిగిపోవుట

న్యూయార్కు, సెప్టెంబరు 14: —

సెంటుఆగ్నెసు అను పరకులతోనిండిన బ్రిటిషువావ లివ్వను లేవునకు పడుమటిదిక్కున 700 మైళ్లదూరమున మునిగిపోయిన దనియు అప్రాంతమునందున్న ఎక్సెసుకుర్డ్‌అను అమెరికాస్టీమరు మునిగిపోయిన వావయందలి 64 మంది వారిరను సంరక్షించెనని వార్త వచ్చినది సెంటు ఆగ్నెసువావ ప్రమాణము 5 వేల టన్నులు

ఘట్టులు బారుచేయబడినను బ్రిటిషువారి బాంబులు అంతులేకుండ పడుచునేయుండెను.

లండను, సెప్టెంబరు 14 —

అడపతడప రాత్రియంతయు వైమానిక సంచలనము జరుగుచునే యుండెను గతరాత్రి విమానదాడులవలన కలిగిన ఫలితమే నేటిరాత్రి గూడ కలిగినట్లు కనబడుచున్నది. శనివారము రాత్రి 8-30 వరకు కొలది విమానములు మాత్రమే లండను ప్రాంతము చేరగలిగెను అప్పుడప్పుడు ఒక విమానము లండను ప్రదేశము గుండుసుమండెను. 10 నిమిషములసాటు క్రిందనుండి ఫిరంగులనుండి కాల్పులు వినపడుచుండెను త్వరలోనే విమానములు తోకముడిచి పారిపోవును. పైనుండి బాంబుముక్కలు యిండ్లపైన పడుచుండును. ఈరాత్రియు రాత్రి జరిగెను.

నేడు విమానదాడి హెచ్చరిక

లండను, సెప్టెంబరు 14 —

ఇవ్వాళ ఉదయం 8-29 గంటలకు మొదటి సారి విమానదాడిహెచ్చరిక చేయబడెను 11 నిమిషాలు తరువాత ఏమిస్కీ భయములేదని ప్రకటించిరి

మూడు ఇటలీ యుద్ధవిమానాల పతనము

అంకారా, సెప్టెంబరు 14 —

డెకానీదీవుల కావల కిందటి వారాంతంలో విమానయుద్ధములో మూడు ఇటలీ యుద్ధ విమానాలు పాల్గొన్నవని, అవి దక్షిణ అనాటోలియాలో ఫిన్కీతీరానికావల సముద్రంలో పడ్డవని రెండు విమానాలు మునిగిపోయినవని యిప్పుడు తెలుస్తున్నది. ఇటాలియను హాస్పిటలు విమానములు అంపలి జరుపుము విసిరెను.ఒక్క ఆఫీసరుమాత్రము ఇన్‌టర్న్ చేయబడెను. మూడవవిమానం అయరతో ఇన్‌టర్న్ చేయబడినది. (రాయిటర్)

బ్రిటనుకు అమెరికా విమానముల సప్లయి

లండను, సెప్టెంబరు 14:—

బ్రిటనుకు అమెరికానుండి ఎన్ని విమానములు పంపబడుచున్నవో పూర్తి వివరములను తెలుపుటకు అమెరికా ప్రభుత్వమువారు ఇష్టపడుటలేదుగాని ఆగస్టులో అమెరికాలో తయారు చేయబడిన విమానములలో అయిదింటవాలును బ్రిటనుకు ఎగుమతి చేయబడెనని యు సెప్టెంబరునెలలో 250 విమానములు అక్టోబరు నవంబరునెలలలో నెలకు 400 విమానములు బ్రిటనుకు పంపబడునని యు పాల్ మాలు గారు అభిప్రాయము తెలుపుచున్నారు

పాకార్డు కంపెనీకి రోల్సరాయిసు ఇంజనుల సప్లయి కంట్రాక్టు

వాషింగటను, సెప్టెంబరు 14 —

రోల్సరాయిసు ఇంజనులను సప్లయిచేయుటకై అమెరికా ప్రభుత్వము పాకార్డుమోటారు కంపెనీవారికి ఆర్డరు ఒకటి అధికార ప్రకటన గావింపబడినది 2390 లక్షల డాలర్ల విలువగల ఇంజనులను ఈ కంపెనీవారు సప్లయిచేయుదురు. ఈ ఇంజనులన్నిటిని బ్రిటిష్ ప్రభుత్వమువారు కొనెదరుగాని ఇంజనులు బ్రిటను అమెరికా ప్రభుత్వములు ఒడంబడిక గావించుకొనిన విషయమై ఎట్టి పత్రమానము తెలియుటలేదు.

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.